RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 325 | పేజీలు : 8 | వెల: రూ : 2 | మంగళవారం , 16- ఏప్రిల్ 2024

# ఈ నియోజకవర్గంలో బీజేపీకి షాక్..



వాస్తవ తెలంగాణ న్యూస్ : ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ పార్లమెంటు పరిధిలోని బీజేపీ పార్టీకి షాక్‌లు తగులుతున్నాయి. పార్టీకి చెందిన కీలక నేతలు పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారు. పార్టీని వీడవద్దని బీజేపీ నేతలు చేస్తున్న బుజ్జగింపులు అసలు వర్క్ అవుట్ కావడం లేదు. దేశ వ్యాప్తంగా బీజేపీ గెలవాలని విశ్వప్రయత్నం చేస్తుంది. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో బీజేపీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బీజేపీ పార్టీకి చెందిన కీలక నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీజేపీ పార్టీ నేతలు షాక్‌కి గురైయ్యారు. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న పులి మామిడి రాజు కమలం పార్టీకి గుడ్ బై చెప్పి.. హస్తం గూటికి చేరారు. పులిమామిడి రాజు శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి వెళ్లిన పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.సంగారెడ్డి బీజేపీ పార్టీ ఇంచార్జ్‌గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడంతో సంగారెడ్డి సెగ్మెంట్‌తో పాటు జిల్లాలో కూడా బీజేపీపై తీవ్ర ప్రభావం పడుతుంది అని, ఆ పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. మరో వైపు బీసీ సామాజిక వర్గంలోని ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి పులిమామిడి రాజు.. సంగారెడ్డిలో బీజేపీకి ముఖ్య నాయకుడిగా పేరుంది. రాజు ఆ పార్టీని వీడడం బీజేపీకి నష్టమే అని అంటున్నారు సీనియర్ లీడర్లు. పులిమామిడి రాజు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అని ఎవరు ఊహించలేదంటున్నారు. ఇంత సడన్‌గా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారు అనేది ఎవరికి అర్థం కావడం లేదు. పులిమామిడి రాజు సొంత ఊరు సంగారెడ్డి జిల్లా సదశివపేట శనివారం మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఉదయం సదశివపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే రోజు పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రచారంలో ఉన్న నేపథ్యంలో రాజు ఇంట్లోనే ఉదయం రఘునందన్ రావుకి టిఫిన్ ఏర్పాట్లు ఉన్నాయని బీజేపీ నేతలు రఘునందన్‌కి చెప్పారు.రఘునందన్ ఉదయం ప్రచారం ముగించుకొని పులిమామిడి రాజు ఇంటికి బయలుదేరగా అప్పటికే పులిమామిడి రాజు అందుబాటులో లేరు. కట్ చేస్తే అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్ లో సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడం అనేది బీజేపీ పార్టీకి పెద్ద షాక్ అనే చెప్పాలి. మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రాజు.. ఆ పార్టీలో టికెట్ వచ్చే పరిస్థితి లేదు అని, బీజేపీ పార్టీలో చేరి సంగారెడ్డి నియోజకవర్గం నుండి బీజేపీ ఎమ్మెల్యేగా బరిలో నిలిచి ఓడిపోయారు. రాజుకు మొన్న జరిగిన ఎన్నికల్లో 25,000 ఓట్లు వచ్చాయి. గతంలో ఇక్కడ పోటీచేసిన అభ్యర్థులకు 16,000 ఓట్లు మాత్రమే వచ్చాయి. పులిమామిడి రాజు బీజేపీ పార్టీలో చేరినప్పటి నుండి సంగారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ క్యాడర్‌లో కొత్త జోష్ కనిపిస్తోంది.

## ఎన్నికల సీజన్‌లో ప్రభుత్వ ఉద్యోగులపై ఈసీ నిఘా




ఎన్నికల విధుల్లో ఉద్యోగులది కీలక పాత్ర. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల వ్యక్తిగత సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఎన్నికల కమిషన్ నిఘా పెట్టింది. వాళ్లు ఉపయోగించే వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్‌ని ప్రత్యేక బృందాలతో పరిశీలిస్తోంది. గతంలో ఆరోపణలు ఉన్న వారిపై మరింత ఫోకస్ పెట్టినట్టు సమాచారం. ఓ నేతకు అనుకూలంగా సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసినా.. వాటిని ఫార్వర్డ్ చేసినా ఎన్నికల కోడ్ ఉల్లంగించినట్టుగానే పరిగణిస్తారు. ఆరోపణలు వచ్చిన ఉద్యోగి ఫోన్ కాల్ డేటాను కూడా పరిశీలించే అవకాశం లేకపోలేదు.పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులదే కీలకపాత్ర. రాష్ట్రవ్యాప్తంగా 1.25 లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారు. 1.5 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వీళ్ళలో దాదాపు 90% ఎన్నికల విధుల్లో పాల్గొంటారు. ఉద్యోగుల్లో 4%ష్ట్ర% క్లాస్ తప్ప అందరికీ ఎన్నికల విధులు తప్పనిసరి. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో వాళ్లంతా పనిచేస్తుంటారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల క్రమంలో వీరికి ప్రత్యేక నియమావళిని ఎన్నికల కమిషన్ జారీ చేసింది. రాజకీయ నేతలతో ఎలాంటి సంబంధాలు ఉండకూడదని అందులో స్పష్టం చేసింది. ప్రతి రాజకీయ నేత సమావేశం వీడియో చిత్రీకరణ ఉంటుందని.. ఇందులో ఉద్యోగులు ఉన్నట్టు తెలిసినా.. నేతలతో సంబంధాలు ఉన్నట్టు ఆధారాలతో ఫిర్యాదులు వచ్చినా తక్షణమే సస్పెన్షన్ తప్పదని స్పష్టం చేసింది.ఎన్నికల కోడ్ లో ఉద్యోగులకు ప్రత్యేక నిబంధన ఉన్నప్పటికీ కొందరు వాటిని

# సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు..



వాస్తవ తెలంగాణ న్యూస్ : జగన్ అనే అర్జునుడుకి ప్రజలనే కృష్ణుడి అండ ఉంది.. ఒక్కరాయితో పెత్తందార్ల ఓటమిని, పేదల గెలుపును ఆపలేరు.. అర్జునుడిపై ఒక బాణం వేసినంత మాత్రాన కురుక్షేత్రాన్ని కౌరవులు గెలిచినట్లా..? ఒక రాయి వేసినంత మాత్రాన దుష్టచతుష్టయం గెలిచినట్లు కాదు.. రాయి వేసినంత మాత్రాన నా సంకల్పం చెక్కు చెదరదు..రాయివేసేంత వరకు దిగజారారంటే వాళ్లు ఓటమి దగ్గరున్నారని అర్థం.. అంటూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి గుడివాడ సభలో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.. విజయవాడలో జరిగిన రాయి దాడి ఘటనపై వైసీపీ అధినేత, సీఎం జగన్ గుడివాడ సభలో స్పందించారు. ఒక్క రాయి వేసినంత మాత్రాన తన సంకల్పం చెక్కు చెదరదన్నారు. రాయివేసేంత వరకు దిగజారారంటే వాళ్లు ఓటమి దగ్గరున్నారని అర్థం. అలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదంటూ సీఎం జగన్ చెప్పారు.రాయి వేసి విపక్షాల వాళ్లు తనకు చేసిన గాయం పదిరోజుల్లో తగ్గుతుందని జగన్ అన్నారు. కానీ, మోసపు పాలనతో చంద్రబాబు పేదలకు చేసిన గాయాలు ఎప్పటికీ మానవు అంటూ విమర్శించారు. ఆయా సామాజిక వర్గాలకు, రైతులకు, విద్యార్థులకు, పేదలకు తాను చేసిన సేవను ఎప్పటికీ మర్చిపోరన్నారు. కుట్రలు చేయడం గాయపెట్టడం మోసం చేయడం చంద్రబాబు నైజం అని.. ప్రతి ఇంటికి మంచి చేయడం తన నైజం అన్నారు.కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వొద్దని ఎన్టీఆర్ ను దింపిన ఘనత చంద్రబాబుది అంటూ జగన్ ఫైర్ అయ్యారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వొద్దన్నది చంద్రబాబు.ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం వద్దన్నది చంద్రబాబు అంటూ ఫైర్ అయ్యారు. విడిపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దన్నది చంద్రబాబు అంటూ పేర్కన్నారు. ఎన్టీఆర్ ను అవమానిస్తారు.. మళ్లీ ఫోటోకు దండలు వేస్తారంటూ మండిపడ్డారు. 58 నెలల మన ప్రభుత్వ ప్రోగ్రెస్ రిపోర్ట్ మీ ముందు పెడుతున్నానని.. తనను మళ్లీ ఆశీర్వదించాలంటూ కోరారు.

# ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ సీనియర్ దళిత నాయకులు శాంతప్ప చేరిక.



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం నాగలిగిద్ద మండలం ఔదాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దళిత బిడ్డ శాంతప్ప సోమవారం నాడు నారాయణఖేడ్లో ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ కుమార్ శెట్కర్ కు భారీ మెజార్ తో గెలిపించాలని ఆశయముతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు నాగల్గిద్ద మండలంలో అన్ని గ్రామాల్లోనూ దళితుల తరపున మైనార్టీల తరపున ఎస్టీల తరపున అన్ని వర్గాల ప్రజల తరపున గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ కు ఎంపీగా గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు కాంగ్రెస్ పార్టీలో కలవడానికి సహకరించిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అయిన అబ్దుల్ రహీం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరీలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు అందేవిధంగా తనకు పార్టీలోకి ఆహ్వానించిన ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుషాయిగూడ డిపోలో ఘనంగా భారతరత్న అంబేద్కర్ జయంతి వేడుకల




వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :కుషాయిగూడ డిపో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న డిపో మేనేజర్ పి.చంద్రకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారత దేశానికే దిశ నిర్దేశాన్ని చూపించి, ఒక గొప్ప న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా, ఈ దేశం లోనే గొప్ప విద్యా వేత్తగా, భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్. ఈ దేశంలో పాతుకుపోయిన అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.... దళితులు, ముస్లింలు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి బడుగు బలహీన వర్గాల జీవిత చరిత్ర మార్చేసిన దార్శనికుడు, యోధుడు డా. బి. ఆర్. అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమాన హక్కులు కల్పించే విధంగా సర్వ సత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా ఆ మహనీయుడు రాజ్యాంగాన్ని రూపొందించారు. నేడు ఏప్రిల్ 14, డా. బి. ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి. ప్రపంచ దేశాల సైతం "జయహో అంబేద్కరా అని ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ దేశానికి ఆయన అందించిన విలువైన సేవలను స్మరించుకుంటున్నాయి.ప్రపంచ అపర మేధావులలో అతి ముఖ్యుడైన డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలను మనందరం కూడా కొనసాగిస్తూ ఆయన మార్గాల్లో నడుచుకోవాలని కోరుకుంటూ, మతతత్వ రాజకీయ పార్టీలను మట్టుకలిపి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ రజిత ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్లు వెల్ఫేర్ మెంబర్లు ఆఫీస్ స్టాఫ్ పందరి, సంజీవరావు, రామకృష్ణ, మోహన్, రాజా నాయక్ బిపి సింగ్, నరేందర్, హరీష్, రత్నం, ప్రభాకర్ ,ఉద్యోగులు పాల్గొన్నారు



# హైలైట్స్

## కీలక హెచ్చరికలు జారీ చేసిన వాతావరణశాఖ..!



వాస్తవ తెలంగాణ న్యూస్ :తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. మొన్నటి వరకు వాతావరణం కాస్త చల్లబడడంతో జనం ఊరటనిచ్చినట్లయ్యింది. ఆదివారం నుంచి ఎండలు మళ్లీ పెరిగాయి. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు చేసింది. రాగల నాలుగు రోజుల్లో ఎండలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.ఈ నెల 17 నుంచి 18 వరకు పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నాగర్ కర్నూల్, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 19 నుంచి 20 మధ్య రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం పలుచోట్ల నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయని వివరించింది.

## సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎంకు చుక్కెదురు..!



**ఈడీకి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం..**

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యం పాలసీ కేసులో సత్వర ఉపశమనం కల్పించేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. కేసు విచారణను 29న విచారణ జరుపనున్నది. సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. కేసు తదుపరి విచారణను వేగవంతం చేయాలని కోరారు. అయితే ఈ నెల 29లోపు విచారణ జరపలేమని కోర్టు తెలిపింది. ఈ నెల 19న విచారణకు జాబితా చేయాలని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది కోరగా.. ధర్మాసనం ఇందుకు నిరాకరిస్తూ 29న విచారణకు జాబితా చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించనుంది.మద్యం పాలసీ కుంభకోణంలో తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా ఉపశమనం కల్పించేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం పాలసీ కేసులో మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు.

## కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టిన బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలం రాసోల్ గ్రామంలో సోమవారం పోలింగ్ బూత్ 55 లో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ప్రచారం చేపట్టారు . అనంతరం ఎంపీ స్థానికులకు కరపత్రాలు పంచుతూ తాను చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు.తదుపరి బీబీ పాటిల్ సమక్షంలో పలువురు బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, జడ్పీటీసీ రాజు రాథోడ్, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం లో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జోరందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం





**–పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తాం**

**ఉప్పల్, ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ ):**ఉప్పల్ మున్సిపల్ స్టేడియం లో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారితో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దత్తు కోరుతూ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి కార్పొరేటర్ రజిత రెడ్డి లు మాట్లాడుతూ గతంలో ఎంపీగా రేవంత్ రెడ్డిని గెలిపించిన మాదిరిగానే సునీత లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్నం సునీత లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ కంది ఆగి రెడ్డి ఎండి తౌఫిక్, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,తవిడబోయిన గిరిబాబు ,సర్వీ మురళీ గౌడ్,బజార్ జగనాథ్ గౌడ్,తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ, డివిజన్ అధ్యక్షులు రాజేష్ ముదిరాజ్,బకారం లక్ష్మణ్, ఎండి రఫిక్, విజయకుమార్, శ్రీకాంత్ గౌడ్,వాకిటి ఆగం రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పాటీల్,తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమరేశ్వరి , డివిజన్ అధ్యక్షులు సుశీల , గీత, అనిత , నాని, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




చర్లపల్లి, ఏప్రిల్ 15( వాస్తవ తెలంగాణ ):చర్లపల్లి డివిజన్ శుభోదయ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ శ్రీ నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బుచ్చన్న గారి శ్రీకాంత్ , మహేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం



చిలుకా నగర్, ఏప్రిల్ 15 ( వాస్తవ తెలంగాణ ):చిలుకా నగర్ చిలకేశ్వర గుట్ట లో ఈ నెల 17 వ తేదీ బుధవారం శ్రీరామనవమి సందర్భంగా అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, విశేష పూజలు అర్చనలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లూరి రాజయ్య చారి, అర్చకులు వెంకటరమణ శర్మలు తెలిపారు. శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని అంగరంగ వైభవంగా అలంకరిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. శ్రీ సీతారాముల కళ్యాణం ను పాల్వంచ పద్మ విఠల్ ,ఆకిటి సౌందర్య నాగిరెడ్డి ,మురంశెట్టి మల్లీశ్వరి , కొలని మంజరి సంతోష్ రెడ్డి ,తుమ్మల ప్రేమలత దేవిరెడ్డి ,భరణి సౌరవ్ తదితరులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై సీతారామ స్వామి ఆశీస్సులు పొందాలని వారు విజ్ఞప్తి చేశారు శ్రీ సీతారామ నా కల్యాణం అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందని ఆయన వివరించారు.



## దంతంపేటలో చేనేత ఆత్మీయ సమావేశం



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :వేటపాలెం మండలం దంతంపేట గ్రామంలో చేనేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చీరాల ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య మరియు యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ మద్దులూరి మహేంద్ర నాథ్ విచ్చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేనేతకి మంచి ఆదరణ లభిస్తుందని చేనేత ఉత్పత్తులు అంతర్జాతీయంగా మార్కెటింగ్ సౌకర్యం కలగజేయుటకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని, చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని, చేనేత కార్మికుల ఉపాధికి వారి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడూ చిత్తశుద్ధిగా పనిచేస్తుందని, చేనేత ఉప వృత్తుల సంక్షేమానికి కృషి చేస్తామని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొగ్గుల పార్థసారథి, నాసిక వీరభద్రయ్య, నిమ్మల పిచ్చయ్య , కౌతరపు జనార్ధన్ , వినుకోట జగదీష్, బుర్ర కవిత,బిజెపి నాయకులు చంద్ర, జనసేన నాయకులు అల్లా శ్రీధర్, ఆర్కే నాయుడు, పసుపులేటి సాయి, కారంపూడి పద్మిని, పృద్వి శ్రీహరి, శ్రీహర్ష, కిరణ్ తేజ, రమేష్ బాబు, మరియు తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాముని సేవలో తరించిన జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయ-ణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి మండలం పరిధిలో రాసోల్ గ్రామంలో సోమవారం శ్రీ రామ, సీత, లక్ష్మణ్ సమేత హనుమాన్ ప్రాణ ప్రతిష్టాపన మరియు శిఖర స్థాపన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని ఎప్పుడూ ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ వారికి శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ దేవతలు ఆశీస్సులు ఎప్పుడూ ఎల్లప్పుడు ఉంటాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, జడ్పీటీసీ రాజు రాథోడ్, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వర్ రెడ్డి ప్రజా దర్బార్ కు విశేష స్పందన




**– సమస్యలు పరిష్కరించే దిశగా పరమేశ్వర్ రెడ్డి చర్యలు**

**ఉప్పల్, ఏప్రిల్ 15( వాస్తవ తెలంగాణ ):**కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం తన నివాసం నందు నియోజకవర్గానికి సంబంధించి నెలకొన్న సమస్యలపై వివిధ కాలనీవాసుల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నందునే తనకు ప్రజలు వినతి పత్రాలు అందజేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అనునిత్యం ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ రామంతపూర్ చిల్కానగర్ నాచారం మల్లాపూర్ కాప్రా కుషాయిగూడ ఏఎస్ రావు నగర్ తదితర ప్రాంతాల నుంచి ప్రజలు తమకున్న సమస్యలను తన దృష్టికి తీసుకురావడమే కాకుండా వినతిపత్రాలను అందజేస్తున్నట్లు వెల్లడి వివరించారు.

## ఘనంగా శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం




**– పాల్గొన్న కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకటరావు**

**హబ్సిగూడ, ఏప్రిల్ 15 ( వాస్తవ తెలంగాణ):** మల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాల ఐక్యత వేదిక ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర్ల స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ , ఈటల జమున , మాజీ ఎమ్మెల్సీ రామచందర్ , బిజెపి హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ , రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం- ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి:ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





చిలుకా నగర్ ఏప్రిల్ 14 ( వాస్తవ తెలంగాణ ): చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ది జిమ్ షార్క్ జిమ్ , ఫిట్ ఫ్రైడ్ , ఫిట్నెస్ సెంటర్ ను ఉప్పల్ శా-సనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ , జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ నెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ బన్నల గీత ప్రవీణ్ మాట్లాడుతూ జిమ్ము , న్యూట్రిషన్ ఫిట్ ఫ్రైడ్ తో పాటు ఏర్పాటు చేసిన మొట్టమొదటి జిమ్ నీ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రజలకు ఆరోగ్యం పట్ల ఎంతో అవగాహన ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని ఆరోగ్యంగా ఉంటేనే మనిషి ఏదైనా సాధించగలరని ఆరోగ్యమే మహాభాగ్యం అని పేర్కొన్నారు. అదేవిధంగా జిమ్ ఓనర్ అయినటువంటి కీర్తి నాయుడు,రవి రాథోడ్,శ్రీ విష్ణు న్యూట్రిషన్ ఫిట్ ఫ్రైడ్ సీఈవో శశాంక్ వేముగంటి లకు అభినందనలు తెలుపుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రుసుము తీసుకోవాలని, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించే విధంగా ప్రోత్సహించాలని వారిని కోరడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటరీ ఇన్చార్జి జహీర్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకుండా జగన్,అశోక్ చరి, రామ్ రెడ్డి, శ్యామ్, బాలు, అతిశేష్ రాథోడ్, వీరేందర్ తదితరులు

## ఈటెల రాజేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ప్రచారం




హబ్సిగూడ, ఏప్రిల్ 15( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడ డివిజన్ కాకతీయ నగర్ ,మధురానగర్ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మహిళా మోర్చా నాయకురాలు రాగి లతా రెడ్డి,గీతా , లక్ష్మి, మహిళా నాయకురాళ్లతో కలిసి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ మాట్లాడుతూ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ను ప్రధానమంత్రి మోడీని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాము చేస్తున్న ప్రచారానికి విశేష స్పందన లభిస్తుందని బిజెపిని గెలిపించి తీరుతామని ప్రజలు పేర్కొంటున్నారని ఆమె వెల్లడించారు మరోసారి మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బడుగు బలహీన వర్గాల

**ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : సూళ్లూరుపేట ఎస్సై కోట రహీం రెడ్డి**



వాస్తవ తెలంగాణన్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్‌హొభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పోలీస్ సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మన భారతదేశం లౌకిక వాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించగలుగుతుందంటే దానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే గట్టి పునాది అని ఎస్సై కోట రహీం రెడ్డి అన్నారు.సాంఘిక సమానత్వం కోసం, అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలన కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు దేశపురోగమానికి బాటలు వేసిన ధీశాలి భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.=అలాంటి గొప్ప మహోన్నతుల ఆశయాల సాధన దిశగా అడుగులు వేయాలని ఎస్సై తెలిపారు.

## సొంత డబ్బులతో స్కూల్ కి త్రాగునీరు తెప్పించిన సామాంతమల్లాం స్కూల్ టీచర్ సుబ్రమణ్యం



వాస్తవ తెలంగాణన్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సామంత మల్లాం పంచాయతి లో ఉన్న ఎలిమెంటరీ స్కూల్ నందు ఉపాధ్యాయులుగా వచ్చినప్పటినుండి స్కూల్ నందు ఏ సమస్య ఉన్న తన సొంత సమస్య లాగా భావించి ప్రతి సమస్యను పరిష్కరించే వ్యక్తి సుబ్రహ్మణ్యం. స్కూల్ నందు త్రాగునీటి సమస్య నుండి పిల్లల చదువు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి వాళ్లకి ప్రత్యేక బోధన చేసే వ్యక్తి సుబ్రహ్మణ్యం. ఇలాంటి ఉపాధ్యాయుడే కదా మన స్కూల్ కి కావాలని అని తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## దాడులతో వైసీపీ ప్రభంజనాన్ని నియంత్రించలేరు పాలగిరి ముద్దుకృష్ణమరాజు

సీతారామపురం, ఏప్రిల్ 14 (వాస్తవ తెలంగాణప్రతినిధి) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై భౌతిక దాడులకు పాల్పడి ప్రజల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ ప్రభంజనాన్ని నియంత్రించలేరని జిల్లా వైసీపీ యూత్ జాయింట్ సెక్రెటరీ పాలగిరి ముద్దుకృష్ణమరాజు హితవు పలికారు. ఆదివారం ఆయన సీతారాంపురం విలేకరులతో మాట్లాడుతూ మేమంతా సిద్ధం కార్యక్రమంలో భాగంగా విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బస్సు యాత్ర నిర్వహిస్తుండగా కొందరు టిడిపి సానుభూతిపరులు రాళ్లతో ముఖ్యమంత్రిపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి చర్యలు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు సిగ్గుపడడం సిగ్గుచేటని, ఎవరెన్ని కుట్రలు చేసినా రాబోయేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్ర ప్రజల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. గతంలో కనీసం 23 సీట్ల కైనా టిడిపి పరిమితమైందని రాబోయే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా కూడా టిడిపి సాధించలేక టిడిపిని మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం లబ్ధి ప్రజలకు నేరుగా చేరువైందని రాబోయే ఎన్నికలలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు రాబోయే ఎన్నికలలో ఓటమిని ముందుగానే గ్రహించి ముఖ్యమంత్రి పై దాడులను సమర్థిస్తున్నారని ప్రజలు చంద్రబాబు నాయుడి వికృత చేష్టలను గమనిస్తున్నారని



ఆయనకు తగిన గుణపాఠం చెప్పే సమయం దగ్గరలోనే ఉందన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుబాకా విజయసాయిరెడ్డి ల గెలుపు సునాయాసం అవుతుందని, ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసిపి అభ్యర్థుల విజయంలో భాగస్వాములవ్వడానికి ఎంతో ఆసక్తిగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు ప్రజల సమస్యలపై పోరాడి కనీసం ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవడానికి ప్రయత్నం చేయాలని ఆయన హితవు పలికారు.

## దేవుని దయ ప్రజల ఆశీర్వాదం జగనన్నకు మెండుగా ఉన్నాయి

సీతారామపురం, ఏప్రిల్ 14 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి): దేవుని



దయ ప్రజల ఆశీర్వాదం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మెండుగా ఉన్నాయని సీతారామపురం పంచాయితీ వైఎస్సార్ సీపీ యువ నాయకులు కటారి శ్రీనివాసులు, కొండమూరి రవీంద్ర, ఏనుగుల రూపేష్ లు పేర్కొన్నారు. వారు ఆదివారం నారాయణప్పపేటలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై-యస్ జగన్మోహన్ రెడ్డి పై టిడిపి అల్లరి మూకలు చేసిన దాడి పిరికిపంద చర్య అని ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజల మెప్పును పొందలేక రాబోయే ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై దాడులకు పాల్పడి అడ్డుతొలగించుకుందామనే దురుద్దేశంతో వ్యవహరిస్తూ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వీరికి త్వరలోనే ఓటు అనే సమాధానంతో ప్రజలు తగిన గుణపాఠం చెబుతానన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోరుతూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులు మెండుగా ఆయన పై ఉన్నాయన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్ర ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని స్వీకరిస్తారన్నారు. రాబోయే ఎన్నికలలో ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేనంపాక విజయసాయిరెడ్డి ల గెలుపుకు మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజుల సూచనలు సలహాలతో శాయ శక్తులా కష్టపడి సీతారామపురం లో వైసీపీ కి భారీ మెజారిటీ వచ్చే దిశగా పనిచేసి వైసిపి అభ్యర్థులను గెలిపించుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా అందిస్తామన్నారు.

## డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన కిషోర్ గునుకుల ఘననివాళి.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):వారి తో మాట్లాడకూడదు వీరిని తాకకూడదు వారు చదువు కోకూడదు వీరు రాజకీయం చేయకూడదు అంటూ అనేక రుగ్మతలను రూపుమాపడానికి ఆ రోజుల్లోనే పునాది వేసి ప్రపంచం గర్వించదగ్గ భారత రాజ్యాంగ రచయిత,గొప్ప రాజకీయవేత్త, న్యాయవాది, అన్నింటికీ మించి గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిజంగా భారతీయులకు అందరికీ పండుగ రోజ ఈ రోజున స్వేచ్ఛ సమానత్వాలు అందరూ అనుభవించ గలుగుతున్నాం అంటే ఆమహాపురుషుని పుణ్యమే ఇప్పటికీ నామ మాత్రముగా అణగారిన వర్గాలకు పదవులు ఇచ్చి వారిని నెత్తినెక్కి తొక్కుతున్న పెత్తందారులకు సమాధానం చెబుతూ అన్యాయంపై తిరగబడిన వారి పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలుపుతూ ఆ పుణ్య మూర్తి జయంతి సందర్భంగా జనసేన పార్టీ తరపున నివాళులర్పిస్తున్నాం. ప్రతి భారతీయుని గుండె లో అంబేద్కర్ చిరస్మరణీయణం నిలిచి ఉన్నారు అని గర్వంగా తెలుపుతున్నాను.

## పార్టీలకతీతంగా అంబేద్కర్ జయంతి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: నేలపట్ల గ్రామంలో పార్టీలకు అతీతంగా అంబేద్కర్ గారి జయంతి వేడుకలు నిర్వహించడం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది అంబేద్కర్ గారిని ఉద్దేశించి అక్కడ ఉన్న గ్రామస్తులు మాట్లాడడం జరిగింది ఇ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మెంబర్ ఎర్రబోయిన భారతి, ఎంపీటీసీ దోమల సంతోషం, కవి రచయిత మనభూమి ట్రస్ట్ ఫౌండర్ ఆఫ్ చైర్మన్ ఉబ్బేపల్లి అశోక్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలకబత్తిని రామారావు , రెంటాల అశోక్, నాగరాజు,%ం% వెంకులు, శోభన్, శ్రీనివాస్, సుధాకర్, ఉపేందర్, నాగరాజు బాబు, తదితరులు పాల్గొన్నారు

## సీఎం జగన్మోహన్ రెడ్డి పై దాడి హేయమైన చర్య : పీసీ అల్లూరు రాజు

సీతారామపురం, ఏప్రిల్ 14 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : సీఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడి హేయమైన చర్య అని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసీ అల్లూరు రాజు అభివర్ణించారు. ఆయన ఆదివారం సీతారామపురంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులతో కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి మీద జరిగిన దాడిపై విలేకరులతో మాట్లాడారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా విశాఖపట్నం ఎయిర్పోర్ట్ లో జగన్మోహన్ రెడ్డి పై చిన్న కత్తితో దాడి చేశారన్నారు. ఆ దాడిని చంద్రబాబు నాయుడు, టిడిపి నాయకులు హాస్యాస్పదంగా చిత్రీకరించి మాట్లాడి అబద్దాలను నిజాలుగా చేసేందుకు టిడిపి నాయకులు ప్రయత్నించారన్నారు. రెండు నెలల క్రితం వరకు కూడా దాడి చేసిన వ్యక్తి జైల్లో ఉన్నాడని అల్లూరు రాజు చెప్పారు. దీనిని బట్టి నేర తీవ్రత ఎంత ఉంది అనేది అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రస్తుతం విజయవాడలో జరిగిన దాడి వెనుక చంద్రబాబు నాయుడు కుట్ర ఉంటుందని అనుమానం కలుగుతుందన్నారు. అబద్ధాలు చెప్పడం, హింసను ప్రేరేపించడం, అధర్మాన్ని పాటించడం ద్వారా చంద్రబాబు నాయుడు మళ్ళీ అధికారంలోకి రావచ్చనే భ్రమలో ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. 14 సంవత్సరాల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబు నాయుడు అధికారం కోల్పోయి ఐదు సంవత్సరాలు గడిచినా ఇంకా గుణపాఠాలు నేర్చుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రజాస్పందన చూసి ఓర్వలేకనే జగన్మోహన్ రెడ్డి పై తెలుగుదేశం పార్టీ వారు రాళ్లదాడి చేశారన్నారు. దెబ్బ తగిలిన లెక్కచేయకుండా బస్సు యా-త్రను కొనసాగిస్తున్న జగనన్నకు ప్రజాబలం తో పాటు ఆ భగవంతుడి ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. ఏదోరకంగా జగన్ బస్సు యాత్రను నిలుపుదల చేయాలనే, దుర్మార్గపు బుద్ధితో ఉన్న



చంద్రబాబుకు భగవంతుడు తగిన శిక్ష వేస్తాడన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి కనుసైగ చేస్తే చంద్రబాబు ప్రజాగలం యాత్ర చేసేవాడా అని ప్రశ్నించారు. బస్సు యాత్ర, సిద్ధం సభలతో ప్రజల్లో విపరీతమైన అభిమానం పెరుగుతుందనే ఉద్దేశంతో దాడులతో రాజకీయాలు చేస్తున్న తెలుగుదేశం పార్టీకి త్వరలో జరగబోయే సా-ర్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఏది ఏమైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై జరిగిన దాడిని తామంతా తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పీసీ అల్లూరు రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వైఎస్ఆర్సీపీ నాయకులు పాలగిరి ముద్దుకృష్ణమరాజు, పోర-ంమామిళ్ల చిన్న కాశయ్య, కనుమర్లపూడి నాగార్జున, షేక్ మౌలాలి, ప్రదీప్ రాజు, మంకెన గిరి, ఆదోని నాగయ్య, వై శ్రీనాథ్, ఆదోని నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## ఆశలన్నీ ఆనం పైనే...

**మర్రిపాడు లో వైసీపీకి భారీ షాక్..!**
**పడమటి నాయుడు పల్లి లో దాదాపు 100 కుటుంబాలు టిడిపిలో చేరిక..!**





మర్రిపాడు.(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఆత్మకూరు





నియోజకవర్గం మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి పంచాయితీ గ్రామాలకు చెందిన సుమారు 100 కుటుంబాలు గిన్నె వెంకటేశ్వర్లు (చిన్నయ్య ), మన్నే కొండారెడ్డి (అంగడి)వనం పెంచలయ్య (మాజీ ఎంపిటిసి ) మర్రిపాడు మాజీ ఎంపిపి కటారి రమణయ్య,పడచల శ్రీనివాసులు,కార్యావుల శ్రీనివాసులు, పాలెం పోలయ్య,నల్లబోతుల వెంకటేశ్వర్లు (పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా సాధికారత కన్వీనర్ ),ఆధ్వర్యంలో ఆత్మకూరు టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పి. ఎన్ పల్లి వైసీపీ నాయకులందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభాగ్యుల.ఆశాజ్యోతి, ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత నిరంతర సేవకుడు ఆనం వెంట నడవాలని టిడిపి పార్టీలో చేరినట్లు వాళ్లు తెలిపారు. గ్రామ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.పల్లె ప్రజలు ఆనం గ్రామానికి రావాలని అపూర్వ స్వాగతం పలికారు.వైసీపీ నుండి టిడిపి పార్టీలో చేరిన వారు.గిన్నె వెంకటేశ్వర్లు, మన్నే కొండారెడ్డి, మన్నే కొండారెడ్డి, మన్నే రామకృష్ణ, మేకల శేఖర్, వనం పెంచలయ్య,శిల్పం బాలకొండయ్య, అద్దంకి వెంకటరమణ,ఎస్. పి జయరాం, శిల్పం బంకా మల్లెంకొండయ్య కావలి మల్లి, నరసింహ పంచాయితీ మజర గ్రామాల్లో 100 కుటుంబాలు టిడిపిలో చేరారు.కార్యక్రమం లో గిన్నె వెంకటేశ్వర్లు (చిన్నయ్య ), మన్నే కొండారెడ్డి (అంగడి) వనం పెంచలయ్య (మాజీ ఎంపిటిసి )మర్రిపాడు మాజీ ఎంపిపి కటారి రమణయ్య,పడచల శ్రీనివాసులు,కార్యావుల శ్రీనివాసులు, పాలెం పోలయ్య,నల్లబోతుల వెంకటేశ్వర్లు (పార్లమెంటరీ నియోజకవర్గ జిల్లా సాధికారత కన్వీనర్),టీచర్ రామయ్య, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పూలతోటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు



**వేడుకల్లో పాల్గొన్న పూలతోట చుట్టుపక్కల గ్రామాల పెద్దలు మరియు యువకులు**

వాస్తవ తెలంగాణన్యూస్ సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం పూలతోట గ్రామంలో ఆదివారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు చుట్టుపక్కల గ్రామస్తులు మరియు యువతపాల్గొన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సభా అధ్యక్షులు కె వి కృష్ణయ్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు జయంతులు జరుపుకునే ముందు య-ంవత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో చూపించాలని ప్రతి ఒక్కరూ ఆయన సిద్ధాంతాలలో నడవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నెన్ని త్యాగాలు చేశారో ఎన్ని కష్టాలు పడ్డాడో ఆ విషయం ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలని మనవి చేశారు. ఈ పూల తోట గ్రామంలో తిరిగి మళ్ళీ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకునే ముందు కచ్చితంగా అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. రాజగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్న ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గుర్తు చేసుకోవాలని తెలిపారు. మనదేశంలోనే కాదు ఇతర దేశాల్లో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క మహోన్నతను వారే చాటిచెబుతున్నారని తెలిపారు, పూల తోట గ్రామపంచాయతీలో అంబేద్కర్ విగ్రహం పెట్టేందుకు మంచి స్థలం చూసి నా వంతుగా కచ్చితంగా నేను కృషి చేస్తానని సభను ఉద్దేశించి తెలిపారు. తూపిల్లి నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సిద్ధాంతాల్ని కాకుండా ఆయన పుట్టుక ఆయన జీవన విధానం ప్రతి ఒక్కటి తెలుసుకోవాలని యువతను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి కృష్ణయ్య, తూపిలి నాగరాజు లెక్చరర్, అందల మాల మహేష్ పూల తోట సర్పంచ్ జాల రాజగోపాల్ రిటైర్డ్ ఏ ఇ ఎలక్ట్రికల్, కే మురళి ఏఇ తడ, ఎన్ భార్గవ్ వీఆర్వో, ఎన్ వెంకటరమణయ్య, ఎం చిరంజీవి, మరియు పూల తోట చుట్టుపక్కల గ్రామస్తులు య-ంవత పాల్గొన్నారు.ఈ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు వాటంబేటి ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

## ఎంఆర్ఎఫ్ కంపెనీ ముందు బి.ఆర్ అంబేద్కర్133 జయంతి వేడుకలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా: పట్టణంలో ఎంఆర్ఎఫ్ ప్రరిశమ ముందు ఘనంగా మన దేశ రాజ్యాంగనిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# ప్రజారంజక పాలనతోనే వైఎస్సార్సీపీలో చేరికలు.

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలన కారణంగానే పార్టీలో





చేరికలు భారీగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 17వార్డుకు చెందిన ముస్లీం మైనారిటిలు, టీడీపీ నాయకులు 170 మంది వైఎ-స్సార్సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పరిపాలనకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ప్రజలు అభిమానులుగా మారుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పేదరికాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుని సంక్షేమాన్ని అందించిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న తలంపుతో అందరూ మెచ్చిన సంక్షేమపథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలవాలని పేర్కొన్నారు.

# మర్రిపాడు నుంచి ఇద్దరు సర్పంచులు టిడిపి లో చేరిక.





మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు నియోకవర్గంలో వైఎస్ఆర్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి మర్రిపాడు మండల పరిధిలోని చుంచులూరు, ఇర్లపాడు పంచాయితీ కి చెందిన సర్పంచులు ఇద్దరు అదే గ్రామానికి చెందిన కొందరు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# యువత ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి :ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.

**అవాస్తవాలను, అబద్దపు హామిలను సమర్థవంతంగా తిప్పికొట్టాలి**
**ఐటీ వింగ్ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):రానున్న ఎన్నికల్లో



యువత క్రియాశీలక పాత్రను పోషించి ప్రజల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని అందరికి అర్థమయ్యేలా క్రియాశీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో ఐటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ ఐటీ విభాగ నాయకులకు రానున్న ఎన్నికల్లో చేయాల్సిన పనులపై దిశానిర్దేశం చేశారు. మన నియోజకవర్గంలో దాదాపు 66 బూత్ లలో 35 శాతం కంటే అధికంగా యువత ఉందని, వారందరిని తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా మీరంతా బాధ్యత తీసుకోవాలన్నారు. మండలాల వారీగా టీంలను ఏర్పాటు చేసుకుని ప్రతి ఒక్కరూ ఎన్నికలను బాధ్యతగా తీసుకుని పనిచేయాలని సూచించారు. ఇప్పటి వరకు ప్రజలకు జగనన్న అందచేసిన సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీ అధికారంలోకి వస్తే ఒక్క సంతకంతోనే దూరం చేయగలరన్నారు. వాలంటీర్ సేవలను నిలిపివేసేందుకు ఒక్కరోజే పట్టిందని, ఇంగ్లీషు మీడియం, నాడు నేడు ఇలా ప్రతి సంక్షేమాన్ని ప్రతిపక్ష పార్టీ నిలుపుదల చేస్తారని, అలా కాకుండా ఉండాలంటే సంక్షేమ ప్రభుత-్వమే కొనసాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే ప్రచారంలో టీడీపీ పార్టీకి చెందిన నాయకులు ప్రజలను బెదిరించే ధోరణలో మాట్లాడుతున్నారని, పించను కావాలంటే మమ్మల్నే అడిగే పరిస్థితి తీసుకొస్తామంటూ చెప్పుకొస్తున్నారని, ప్రజలందిరకి వీడిని తెలియపరిచే అర్థాతే ప్రమాణికంగా మన ప్రభుత్వం గత ఐదేళ్లలో ఎలా పనిచేసిందో, రానున్న రోజులలో ఎలా పనిచేస్తుందో వివరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఐటీ విభాగం సభ్యులు రానున్న ఎన్నికలకు సంబంధించి నెల రోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటామని చెబుతున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తామంతా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకున్న విషయాన్ని ప్రజలకు వివరిస్తామని అన్నారు. అవాస్తవాలను, అబద్ధపు హామిలను సమర్థవంతంగా తిప్పికొట్టే విధంగా ఐటీ విభాగ సభ్యులు పనిచేస్తామని ముందుకొస్తున్నారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కోరిన విధంగా స్టార్ క్యాంపెయినర్లుగా మారి 175కు 175 స్థానాల్లో విజయం సాధించే విధంగా కృషి చేద్దామని

# రాజ్యాంగ విలువలను కాపాడే ప్రభుత్వం రాబోతుంది.



**ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు సిటీ నియోజకవర్గం 53వ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ జయంతి రోజున ఆయన్ని స్మరించుకుంటూ ముందుకు సాగుతున్నాం అని అన్నారు. గత ఐదేళ-్లలో ప్రజల స్వేచ్ఛను హరించి వైసీపీ ప్రభుత్వం రాజ్యాంగానికి ఎలా తూట్లు పొడిచిందో గమనించాం అని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అందాల్సిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా దారి మళ్ళించి ఎలా దోపిడీ చేశారో చూసామన్నారు. స్వయం ఉపాధి సబ్సిడీ ఋణాలు కూడా లేకుండా అందరినీ అణగదొక్కారని, రానున్న టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంలో ఇటువంటి పరిస్థితులు ఏమాత్రం ఉండబోవని స్పష్టం చేశారు. అంబేద్కర్ గారి రాజ్యంగం విలువలను కాపాడే విధంగా పరిపాలన ఉంటుందని అన్నారు. వచ్చే ప్రభుత్వంలో నగరం నుండి బలమైన ప్రాతినిధ్యం ఉండేలా ఎంపీగా వీపీఆర్ గారిని, ఎమ్మెల్యేగా నారాయణ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ రాచగిరి చంద్ర, మూలం భాస్కర్ , కంపా ఈశ్వరయ్య, టి. విశ్వనాథ్, , కర్నాటి సుధాకర్ రెడ్డి, నవూరి వినయ్ కుమార్, బాజి సాహెబ్నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులు సమర్ధవంతంగా నిర్వహించండి

## – పి ఓ, ఏపీవో శిక్షణ తరగతులను పరిశీలించిన కలెక్టర్ హరి నారాయణన్.

నెల్లూరు, ఏప్రిల్ 15:(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులకు హాజరయ్యే పి ఓ లు, ఏపీవోలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా పోలింగ్ విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ కళాశాల, వి ఆర్ లా కళాశాలలో నిర్వహించిన పోలింగ్ అధికారుల శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించారు. డీకే డబ్ల్యూ కళాశాలలో శిక్షణా తరగతులను పరిశీలించిన కలెక్టర్ పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. వి ఆర్ లా కళాశాలలో శిక్షణ అనంతరం పోలింగ్ అధికారులకు నిర్వహించిన పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. ప్రశ్నాపత్రంలోని పలు ప్రశ్నలను అడిగి ఏ మేరకు శిక్షణ పొందారో పరిశీలించారు. ఈవీఎం మిషన్ వాడకం పై పోలింగ్ సిబ్బందికి ఇస్తున్న శిక్షణను కలెక్టర్ దగ్గరుండి పరిశీలించారు. పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వర్తించాలని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా తమ వంతు కృషి చేయాలని




ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట నెల్లూరు, నెల్లూరు రూరల్ రిటర్నింగ్ అధికారులు వికాస్, మలోల, ఏ ఆర్ ఓ జీవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో లుకలుకలు ఇష్టానుసారంగా నిర్మాణాలు

ఏఎస్పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏఎస్ పేటలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నారు. ఎవరి దుకానాల ముందు వారే సిమెంట్ ఇటుకలతో మ్యాన్ హెూల్స్ నిర్మించుకుంటూ ఉండడంతో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. ఈ విషయం తెలిసిన అధికారులు ఇటు గుత్తేదారు మౌనంగా ఉన్నారు పనులలో నాణ్యత లోపించింది. ఈ విషయమై అధికారులు చేతులెత్తేశారు పనులు జరుగుతున్న వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టాలని 60 లక్షల నిధులు మంజూరయ్యాయి. అందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించి పనులను కాంట్రాక్టర్ కు అప్పజెప్పింది పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నత్తనడకన నిర్మాణాలు చేపడుతున్నారు గత వారం రోజులుగా పనులు నిలిపివేయడంతో దుకాణదారులు తమ అంగళ్ళ ముందు తామే సిమెంటు ఇటుకలతో మ్యాన్ హెూల్స్ నిర్మిస్తున్నారు. మ్యాన్ హెూల్స్ కాంక్రీట్ తో చేయాల్సి ఉండగా పనులు ఆలస్యం అవుతున్నాయని తమకు ఇబ్బంది అని చెప్పి దుకాణా దారులే నిర్మించుకుంటున్నారు. దాంతో పైప్ లైన్ లెవెలింగ్ లేకుండా పోతుంది, మ్యాన్ హెూల్స్ పటిష్టంగా నిర్మించకపోవడం వల్ల డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినే అవకాశముంది. పనుల నాణ్యత లోపం విషయాన్ని సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా మ్యాన్ హెూల్స్ సిమెంటు రాళ్లతో నిర్మించరాదని అలాంటి



వాటిని తొలగిస్తున్నామని చెబుతున్నారే తప్ప క్షేత్రస్థాయిలో వచ్చి పరిశీలించడం లేదు . డ్రైనేజీ నిర్మాణాలలో లుకలుకలు ఉన్న కాంట్రాక్టర్కు అధికారులు వంతు పాడుతున్నారే తప్ప అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దాంతో డ్రైనేజీ నిర్మాణంలో నీలి నీడలు నెలకొన్నాయి, పనులు కూడా తీవ్ర జాప్యం జరుగుతుండడంతో నెలలు తరబడి దుకాణదారులు వ్యాపారాలు లేక అవస్థలు పడుతున్నారు. ఇకనైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి డ్రైనేజీ పనులు త్వరితగతిన పనులు జరిగేలా చూడాలని నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోర-ుతున్నారు. ఈ విషయమై ఆత్మకూరు ఆర్డబ్ల్యూఎస్ డిఈ నీ వివరణ కోరగా నాణ్యత లోపించిన మ్యాన్ హెూల్స్ ని తొలగించేలా చర్యలు తీసుకుంటామని సిమెంట్ ఇటుకలతో ఎవరికి వారు కట్టుకోరాదని పనులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో ఏఎస్ పేట మండలంలో ఘనంగా డా బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు

ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ఏఎస్ పేట మండలం లోని గుంపర్లపాడు,గుడిపాడు, అనుమసముద్రం వినాయక





సెంటర్లో,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి డా బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమహనీయుడు మన నవ భారత రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ గారి జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉ ందని..ఆయన జననం 1891 మహారాష్ట్రలోని అంబవాడలో పుట్టిన ఆ మహనీయుడు ప్రపంచం దేశాలు తిరిగి ఈ దేశానికి పేరు తెచ్చిన వారిలో ఆయన మొదటి వరుసలో ఉంటారని ఆయన సాధించిన డిగ్రీలు చూసి నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలోఎంఎస్పీ సీనియర్ నాయకులు తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ దుడ్డు రవి మాదిగ దుడ్డు బాబు మాదిగ,సిహెచ్ ఆనంద్ మాదిగ,ఎస్ సునీల్ ,ఎంఈఎఫ్ నాయకులు ఎం.హజరత్తయ్య జలదంకి సురేష్,కె నాగార్జున, ఎస్ సురేష్, జి చిన్నయ, మాదిగ,గంగపట్ల వెంకటేష్ మాదిగ,గంగపట్ల మహేష్ మాదిగ,వయ్యాటి కొండయ్య మాదిగ,ఎన్ అభిరామ్,బి.మల్లికార్జున, జి దివాకర్, టి బాలాజీ మాదిగ,అన్ని గ్రామలలో కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఉపకులాల ప్రజలు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు

# నాన్నగారి ఆకాంక్షకు మద్దత్తు ఇవ్వండి- ఆదాల హిమబిందు.

**నాన్నగారిపై ప్రజలు చూపిస్తున్న ప్రేమానురాగాలు మరువల-ేము- ఆదాల హిమబిందు**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నాన్నగారు, నెల్లూరు రూరల్ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆశించిన, ఆకాంక్షిస్తున్న నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రతి ఒక్కరు వారి సంపూర్ణ మద్దత్తు ఇవ్వాలని ఆయన కుమార్తె ఆదాల హిమబిందు కోరారు. 25 సంవత్సరాలలో ప్రజాసేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన నాన్నగారు నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధి చెందిన నెంబర్.1 నియోజకవర్గంగా తీర్చిదిద్ది, ప్రశాంతమైన సుపరిపాలన అందించాలన్న ఆయన లక్ష్యానికి ప్రతి ఒక్కరు తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదాల హిమబిందు కోరారు. ఈ మేరకు సోమవారం 29వ డివిజన్ వెంకటరెడ్డి నగర్ లో ఆ డివిజన్ కార్పొరేటర్ షేక్ సత్తార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నాన్నగారి పైన నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలు చూపిస్తున్న ప్రేమానురాగాలను తాము ఎన్నటికీ మరచిపోలేమని, జీవితాంతం ప్రజలకు రుణపడి ఉంటామని ఆదాల హిమబిందు తెలిపారు. 29వ డివిజన్లో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు విచ్చేసిన ఆదాల హిమబిందుకు స్థానిక వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు, ప్రజలు,మహిళలు భారీ స్వాగతం అందించారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశనిర్దేశంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదరణ ప్రభాకర్ రెడ్డికి



మద్దత్తుగా ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటింటా ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన తనకు గొప్ప ప్రేమ అనురాగాలతో ఘన స్వాగతం పలికిన స్థానిక ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆదాల హిమబిందు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జె సి ఎస్ కన్వీనర్ కొండ సాయి రెడ్డి, మాజీ కార్పొరేటర్ రావుల వెంకటజ్యోతి, పార్టీ నాయకులు సిహెచ్ సూరిబాబు, షేక్ జాకీర్, ఆర్ అమర్నాథ్, హరి రెడ్డి, రజినీ, ప్రభాకర్ రెడ్డి , నారాయణ, వినోద్, బుద్ధా, దేవి, దిలీప్, ఆంజాద్, ఖయ్యాం , సుబ్రమణ్యం, ఇంతియాజ్, రఫీ , అల్తాఫ్ , బషీర్ , షబ్బీర్ , నిసార్, పఠాన్ ఫయాజ్ ఖాన్, తదితరులతోపాటు నెల్లూరు నగర వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, నందూరు హరితరెడ్డి, ముంగమూరు భార్గవరెడ్డి, స్థానిక డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో

# సర్పంచ్ మారిన ప్రజలు మారేప్రశ్న లేదు.

**ఇందూరు విష్ణువర్ధన్ రెడ్డి**



మర్రిపాడు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : మర్రిపాడు మండలం చుంచులూరు సర్పంచ్ చీలపోగు చామంచయ్య ఆదివారం వైసీపీని వీడి టిడిపి లో చేరినట్లు పత్రికల ద్వారా అందిన సమాచారం మేరకు స్పందించిన స్థానిక మాజీ సర్పంచ్ కుమారుడు ఇంటూరు విష్ణువర్ధన్ రెడ్డి తమ బలగంతో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్వగృహం బ్రాహ్మణ పల్లి కి వెళ్లి పార్టీ మారింది సర్పంచ్ తప్ప ప్రజలు మారలేదని తెలిపారు తమ కాలనీ వాసులు ఎవరు పార్టీ మారలేదని ఎస్సీ కాలనీ వాసులు తెలియజేసారు. ఇంటూరు విష్ణువర్ధన్రెడ్డి ఆధ్వర్యంలో చుంచులూరు గ్రామానికి చెందిన కొందరు టిడిపి నాయకులు వైసీపీ లో చేరి స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చేతులు మీదుగా వైసీపీ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు వారిని ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి వైసీపీ పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించారు. చుంచులూరు గ్రామంలో వైసీపీ కి ఎప్పుడు మెజార్టీ వస్తుందని భరోసా ఇచ్చారు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి నడు-స్తామని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

# టిడిపి లోకి ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్



ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఆనం. రామనారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరిన వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గోపారం వెంకట రమణమ్మ.. నాగుడుపాడులో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న ఒక కార్యక్రమం లో తెలుగుదేశం కండువా కప్పుకొని టిడిపి పార్టీలోకి చేరింది. ఇప్పటికే వైసిపి నుండి మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్ మండలాధ్యక్షులు కేత వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ రమాదేవి తెలుగుదేశం లోకి చేరిన

# ఉదయగిరిలో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

**అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అని కరపత్రాలు పంపిణీ**

**అగ్నిమాపక శాఖ అధికారులు ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు పై అవగాహన అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరిలోని అగ్నిమాపక కేంద్రం నందు అగ్నిమాపక వారోత్సవాల మొదటిరోజు సందర్భంగా కరపత్రాలు పంపిణీ జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ 194 4 సంవత్సరంలో ముంబైలో జరిగిన ప్రమాదంలో అసువులు భారీ అమరులైన ఫైర్ సిబ్బంది జ్ఞాపకార్థంగా ఈ వారోత్సవాలు అగ్ని ప్రమాదాలు గాలివాన గ్యాస్ ప్రమాదాలు నివారణకు ఉపయోగించే పనిముట్లు ప్రదర్శించిన ఫైర్ సిబ్బంది పూర్తిగా అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు చర్యలు గురించి అవగాహన కల్పించడం జరిగినది ప్రతి సంవత్సరము ఏప్రిల్ 14న అగ్నిమాపక శాఖ వారోత్సవాలు మొదలవుతాయని అన్నారు అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా 112 కి సమాచారం అందించాలని అన్నారు అగ్ని ప్రమాదాలు గ్యాస్ లీక్ వల్ల గాని బాణాసంచా కాల్చినప్పుడు గాని గ్యాస్ సిలిండర్ లో మరియు రెగ్యులేటర్ లో ఏదైనా ఇబ్బంది కలిగితే సొంతగా రిపేర్ చేయవద్దని గ్యాస్ డీలర్ ని సంప్రదించాలని అన్నారు గ్యాస్ లీక్ అయితే గాబరా



పడకండి వెంటనే రెగ్యులేటర్ వాల్యూ ఆపి వేయండి ఎలక్ట్రికల్ చిచ్చులు ఆన్ ఆఫ్ చేయవద్దు అని తెలిపారు పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే గడ్డివాములుగా వేయండి గెడ్డివాములు నుండి నివాస గృహములకు తప్పనిసరిగా 60 అడుగుల దూరం పాటించవలెను గుడిసెకు గుడిసెకు మధ్య నా కనీస దూరం పాటించవలెను అని అవగాహన కల్పించడం జరిగినది ఉదయగిరి పట్టణ ప్రజలకు అగ్నిమాపక నివారణ గురించి అవగాహన ఫైర్ సిబ్బంది అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సమావేశంలో మాట్లాడుతున్న చెంచలబాబు యాదవ్: ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు టిడిపికి మాత్రమే చెంచలబాబు యాదవ్



ఉదయగిరి ఏప్రిల్ 15 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ప్రజలను ఓటు అడిగే నైతికహక్కు తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉందని జెడ్పీ మాజీ చైర్మన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పోన్నెబోయిన చెంచలబాబు యాదవ్ తెలిపారు. సోమవారం ఉదయగిరి పట్టణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో నియోజకవర్గస్థాయి బూత్ ఇన్చార్జిల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాబు మాట్లాడుతూ బూత్ ఇన్చార్జులు ప్రతి గడప,గడపకు వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించాలన్నారు. బూత్ ఇన్చార్జిలకు సమయం ఆసన్నమైనందున ప్రతి ఒక్కరూ సమయానుకూలంగా నెలలో ఆరు-సార్లు అయినా ప్రజలతో సమన్వయంగా వ్యవహరించాలి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్, అలాగే ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించుకొని తీరాలన్నారు. అందరి సమిష్టి కృషితోనే టిడిపి అభ్యర్థుల విజయం తథ్యమన్నారు. అఖండ మెజారిటీతో ఇరువురు అభ్యర్థులను గెలిపించుకొని చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ బయన్న యాదవ్, ముస్లిం మైనార్టీ సెల్ నాయకుడు షేక్ రియాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లిపోగు రాజా, బొజ్జ నరసింహుల తో పాటు బూత్ ఇన్చార్జిలు, నాయకులు

# ఉదయగిరిలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆర్టీసీ డిపో గ్యారేజ్ సిబ్బందికి అవగాహన సదస్సు

**అగ్నిమాపక శాఖ అధికారులు ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపో గ్యారేజ్ నందు సిబ్బందికి భద్రతను నిర్ధారించండి దేశ నిర్మాణానికి సహకరించండి అంటూ రెండో రోజు వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు వాటి చర్యలు ఎలా అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే గడ్డివాములుగా వేయండి గడ్డివాములు నుండి నివాసములకు తప్పనిసరిగా 60 అడుగుల దూరం పాటించవలెను గుడిసెకు గుడిసెకు మధ్యన కనీస దూరం పాటించవలెను బహిరంగ మంటలను అనుమతించరాదు దీనివలన నిప్పురవ్వలు గాలిలో ఎగిరి అగ్ని ప్రమాదాలకు కారణమగును అందుబాటులో తగినంత నీటిని బిందెలతో గాని కడవలతో గాని నిలువ చేస్తూ కొనవలెను వంట పొయ్యి దగ్గరగా వంట చెరుకు నిలువ ఉంచరాదు వంట పొయ్యిని ఉపయోగించిన తర్వాత నుసి బొగ్గుని పూర్తిగా ఆర్పకుండా చెత్తకుప్పలలో పారవేయరాదు దీని వలన తిరిగి మంటలు ఏర్పడి అగ్ని ప్రమాదాలు జరుగుటకు అవకాశం కలదు పూరి గుడిసెలు



ఇళ్లల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో ఉపయోగించాలి గడ్డివాములకు దగ్గరగా ఎటువంటి అద్దం ముక్కలను ఉంచరాదు పడవేయరాదు గుడిసెల్లో ఎలక్ట్రికల్ వైర్ల యొక్క జాయింట్లు ఉండరాదు మరియు ఒక ప్లగ్గుతో ఎక్కువ కనెక్షన్లు ఇవ్వరాదు ఎలక్ట్రికల్ విడి వైర్లను సాకెట్ లో పెట్టరాదు కచ్చితంగా ప్లగ్గులను ఉపయోగించవలెను విద్యుత్ తీగల కు దగ్గరలో కింద గడ్డివాములను వేయరాదు ఈ విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తండ్రి ని గెలిపించాలని తనయుడు విస్తృత ప్రచారం



నాన్న ని గెలిపించండి నమ్మకాన్ని వమ్ముచేయక సేవ చేస్తాం. ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారి తనయుడు మేకపాటి అభినవ్ రెడ్డి మామయ్య ని గెలిపించండి ఉదయగిరి అభివృద్ధి ని చేసి చూపిస్తాము ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోడలు మేకపాటి నిహారికా రెడ్డి గారు...
తాతయ్య ని గెలిపించండి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మనుమరాలు మేకపాటి ఐరా రెడ్డిఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నియోజకవర్గం కేంద్రమైన ఉదయగిరి లో గడప గడపకు తిరుగుతూ మేకపాటి రాజన్న గెలుపు కొరకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న మేకపాటి అభినవ్ రెడ్డి దంపతులు. ఘన స్వాగతం పలికి గడప గడపన చిక్కని చిరునవ్వు లతో ప్రతి ఇంటికి ఆహ్వానిస్తూ మేకపాటి రాజ గోపాల్ రెడ్డి కి తమ మద్దతు ని తెలియజేస్తున్న ఉదయగిరి ప్రజలు...
లిమేకపాటి నిహారికా రెడ్డి తో కలసి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి గెలుపు కొరకు ప్రచారం లో వందలాది పాల్గొన్న మహిళలు ఉదయగిరి నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు

# యూత్ జాంబవ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



కూసుమంచి వాస్తవ తెలంగాణ :అంబేద్కర్ జయంతినీ పురస్కరించుకొని కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామం యందు మహారాజుల కాలనీలొ జాంబవ యూత్ ( రి.నెం 18/2022) ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, సిపిఐ పార్టీ మండల మండల కార్యదర్శి భూక్యా నరసింహ, బిజెపి మండల ఉపాధ్యక్షులు మట్టే చినరాములు, పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, నివాళ్ళులు అర్పించి కేక్ కట్ చేశారు, అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణి చేశారు,ఈ సందర్భంగా జాంబవ యూత్ కమిటి సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను 'విశ్వ మానవుడనీ' పీడిత ప్రజలు తమ సమస్యలు లేవనెత్తేందుకు, హక్కులను సాధించుకునేందుకు బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని, అసమానతలు లేని సమాజం కోసం అహర్నిశలు శ్రమించిన. మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,ఆ మహనీయుడు ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకొని గ్రామంలోని యువకులు జ్ఞానాన్ని పెంపొందించుకోవలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంగతులు ఉపేందర్ రెడ్డి, కత్రోజు పాండురంగ చారి, తేలు పిచ్చయ్య, జిల్లా మైసయ్య,జాంబవ యూత్ కమిటి నిర్వాహకులు మట్టే దేవేందర్,జిల్లా లింగయ్య, మంద నాగరాజు, జిల్లా నాగరాజు, జిల్లా నాగయ్య, జిల్లా సైదులు, జిల్లా గుర్వయ్యా, మట్టే యల్లయ్య, మట్టే గురవయ్య, మామిడాల లింగయ్య , జిల్లా గురవయ్య, జిల్లా వెంకన్న, జిల్లా శంకర్, మట్టే లింగయ్య,జిల్లా లాలు, గుండేపంగు మధు, మట్టే గోవర్ధన్ ,జిల్లా నవీన్, దారెల్లి పిరయ్య, జిల్లా ఉదయ్, బాబు, జిల్లా ఉపేందర్, మధు, చెరుకుపల్లి మాల్సూర్ , ఉపేందర్, జిల్లా వెంకన్న ,గ్రామ మహిళలు మట్టే సరోజన,మంద నవ్య,మట్టే లత, జిల్లా ఉషా, తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం.

- **ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం..**
- **అసెంబ్లీ నియోజకవర్గాలకు కార్యాలయాలు, పార్లమెంటుకు.**
- **కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ.**
- **ఈనెల 25 వరకు నామినేషన్లు.**
- **ఈనెల 26న స్క్రూటినీ,**
- **29 వరకు**
- **ఉపసంహరణకు గడువు**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ వెల్లడి.**




నెల్లూరు, ఏప్రిల్ 15 :(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):2024 సార్వత్రిక ఎన్నికలకు జిల్లావ్యాప్తంగా ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, నామినేషన్ల స్వీకరణలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు, లోక్‌సభ నియోజకవర్గానికి నెల్లూరు కలెక్టరేట్‌లోని ఆర్వో కార్యాలయం లో నామినేషన్ లు స్వీకరిస్తారన్నారు. కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులు ఫామ్%-%1 నోటిఫికేషన్‌ను ఈనెల 18న విడుదల చేస్తారన్నారు. ఈనెల 18 నుంచి 25వరకు ప్రభుత్వ సెలవులు మినహాయించి మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఈనెల 26న నామినేషన్ల స్క్రూటిని, 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా కలెక్టర్ చెప్పారు. ఉపసంహరణ అనంతరం పోటిలో నిలిచిన అభ్యర్థులను ఫామ్%-%7ఎ ద్వారా ప్రకటిసా-మన్నారు. మే 12వరకు పోస్టల్ బ్యాలెట్లు, శిక్షణ మొదల్కెన ఎన్నికల ప్రక్రియ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతున్నాయన్నారు. మే 12న పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, స్టేషనరీ ఇతర పోలింగ్ సామాగ్రి అందజేస్తామని, ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని వాహనాల్లో పంపనున్నట్లు చెప్పారు. మే 13 పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం జిల్లాలో గతానికి కంటే ఎక్కువగా ఓటింగ్ శాతం పెంచడమైన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ హరి నారాయణన్ చెప్పారు. ఎపిక్ కార్డుతో పాటు 10 రకాల గుర్తింపు కార్డుల్లో ఏద్కెనా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కలక్టర్ చెప్పారు. ఈసీఐ గుర్తింపు పత్రాలు గల పాత్రికేయులకు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రెండురోజుల్లో మీడియా వారికి ఈసీఐ అథంటికేషన్ పత్రాలు అందిస్తామని, ఈమేరకు పోస్టల్ బ్యాలెట్ అవసరమైన వారు నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మే 3వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్లు ప్రింట్ అవుతాయని, కేటగిరిల వారీగా పోస్టల్ బ్యాలెట్లు అందిస్తామన్నారు. మీడియా, పోలీసు వారు ఆయా ఆర్వో కార్యాలయల్లోనే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. సర్వీసు ఓటర్లు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మాత్రమే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాట్లు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇస్తున్న కేంద్రాల్లో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, జనం రద్దీగల బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు మొదల్కెన ప్రాంతాల్లో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వుందో తెలియజేసేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరి పత్రికలలో ప్రచురించే రాజకీయ ప్రకటనలకు ఎవరు ప్రకటనలు ఇస్తున్నారో వారి వివరాలు ప్రచురితమైన ప్రకటన క్రింది భాగంలో ప్రచురించాలన్నారు. అలాగే పత్రికలలో ప్రకటన ప్రచురితమైన 3 రోజుల్లోగా జిల్లా మెజిస్ట్రేట్ కు డిక్లరేషన్ అందజేయాలన్నారు.పాంప్లేట్స్,పోస్టర్లు ప్రింట్ చేసే ప్రింటర్లు డిక్లరేషన్ అంద జేయా లన్నారు. డిక్లరేషన్ ఇవ్వని వారిపై ఆర్‌పి యాక్టు 127ఎ ప్రకారం నోటీస్ లు ఇస్తామన్నారు. . ఎంసిఎంసి కమిటీ ద్వారా ఇప్పటివరకు 182 రాజకీయ ప్రకటనలు, ఐవిఆర్ఎస్ 9, టీవీ యాడ్స్ 3, ఎఫ్ ఎం రేడియో యాడ్స్‌కు ముందస్తు అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. 48 గంటల కంటే ముందుగానే అనుమతులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో జిల్లా యంత్రాంగానికి అన్నివిధాల సహకరిస్తున్న పాత్రికేయ మిత్రులకు కలెక్టర్ హరి నారాయణన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తుంటే ఆధారాలు తప్పనిసరి జిల్లాలో 18 చెక్‌పోస్టులతో పాటు ఎస్ఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్లు కలెక్టరు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.2.63 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు చెప్పారు. రూ.50వేల కంటే ఎక్కువగా నగదు తీసుకెళ్తుంటే తగిన ఆధార పత్రాలు చూపించి తీసుకెళ్లొచ్చని, ఆధారాలు లేకుంటే సీజ్ చేయనున్నట్లు చెప్పారు. రూ.10లక్షల లోపు నగదు పట్టుబడితే జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీ పరిశీలించి రాజకీయ కోణం లేదని సరైన ఆధారాలు వుంటే నగదు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి ఆధారాలు లేకుండా రాజకీయ అవసరాలకు ఉపయోగపడే డబ్బు అని ధ్రువీకరణ అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామన్నారు. రూ.10లక్షలు దాటితే ఆదాయపన్నుశాఖ అధికారులకు అప్పగించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 58 కేసులు నమోదు చేయగా, 35 పరిష్కరించామని, 23 స్క్రూటీనిలో ఉన్నట్లు చెప్పారు. పోలీసు చెక్‌పోస్టులతో పాటు నియోజకవర్గానికి 3 స్టాటిస్టికల్ సర్వయిల్ టీమ్స్ పనిచేస్తున్నాయన్నారు. వెబ్ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె సదారావు, సమాచారశాఖ ఇంజనీరు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి ప్రజలు సహకరించాలి.

**స్వయంగా వాహన తనిఖీలను పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 15న సోమవారం ఎస్పీ బాపట్ల జిల్లాలోని వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్వయంగా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించి, పోలీసు అధికారులకు తగిన సూచనలు చేసినారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో ప్రజలను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను అరికట్టి, ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. దానికి అనుగుణంగా చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. 24/7 విధులు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. సరైన పత్రాలు లేకుండా రూ.50,000/- కంటే ఎక్కువ నగదు ఎవరైనా తరలిస్తూ ఉంటే వాటిని సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించాలని సూచించారు. అక్రమంగా మద్యం, ప్రజలను ప్రలోభాలకు గురిచేయడానికి ఉపయోగించే వస్తువులు, బహుమతులు తరలిస్తుంటే వాటిని సీజ్ చేయాలన్నారు. నగదు, అక్రమ మద్యం, ఇతర వస్తువులు సీజ్ చేసేటప్పుడు వీడియోగ్రఫీ చేయించాలన్నారు. చెక్ పోస్ట్ లలో



విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు రూ.50 వేలకు మించి నగదు, ఎక్కువ నగలు తీసుకువెళ్ల వద్దని, ఒకవేళ అత్యవసర వైద్యం, కళాశాలల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకువెళ్ళవలసి వస్తే వాటికి సంబంధించిన ఆధారాలు, ధ్రువీకరణ పత్రాలను అధికారులకు చూపించాలన్నారు. బాపట్ల జిల్లా పరిధిలో నిర్వహిస్తున్న 12 చెక్ పోస్టులలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ వాటి వివరాలను నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. కనుక ప్రజలు ఎన్నికల నియమావళిని పాటిస్తూ వాహన తనిఖీలు చేస్తున్న పోలీస్ సిబ్బందికి సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగం పెంచాలి



**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**

సూర్యాపేట టౌన్,ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ న్యూస్) : జిల్లాలోని 584 అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను జూన్ 5వ తేదీ కల్లా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. సోమవారం సూర్యాపేట మండలం లోని భాషా నాయక్ తండ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో గుర్తించబడిన 584 ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో వసతుల కల్పన కోసం త్రాగునీరు, విద్యుత్తు, మైనర్ బాలికల టాయిలెట్స్ ,సుందరీకరణ పనులు నిర్దేశించిన సమయంలోపు పూర్తి చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాలలో సంబంధిత కమిటీ సభ్యులతో కలిసి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో 576 పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే 555 పాఠశాలల కమిటీలు బ్యాంకు ఖాతాలను ప్రారంభించారని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ అగ్రికల్చరల్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ( %జుఋఎం%)వారు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు .రైతుల కొరకు వేసిన చలవ పందిళ్ళను పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. తేమ శాతం యంత్రం ద్వారా రైతులకు తెచ్చిన ధాన్యాన్ని దానిలో పరిశీలించారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు ధాన్యాన్ని మంచిగా ఆరబెట్టుకుని రావాలని సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులు ఐరిష్ వల్ల చాలా ఇబ్బందులు గురవుతున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీని నుండి మినహాయింపు కోరవాల్సిందిగా ప్రభుత్వానికి తెలుపవలసిందిగా ఈ సందర్భంగా వారు కోరారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే వారికి కేటాయించడం మిల్లులకు రవాణా చేయాలని కలెక్టర్ ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ప్రసాద్,పిఎసిఎస్ వేంకట రెడ్డి, వెంకటేష్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి బీఆర్ఎస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మడం లేదు మంత్రి కొండ సురేఖ.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :బిజెపి బీఆర్ఎస్ నాయకులు మాటలను ప్రజలను లేదని రాష్ట్ర దేవాదాయ అటవీశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సంగారెడ్డి లోని పరిధిలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో నియోజకవర్గం కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రతినిత్యం వహించిన మెదక్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక కార్యకర్త రెండు నుంచి పది ఓట్లు తీసుకువస్తే మెదక్ ఎంపీ స్థానం ఈజీగా తెలుసుకోవచ్చని కొండా సురేఖ సూచించారు 25వేల మెజారిటీతో తప్పకుండా గెలుచుకుంటామని స్పష్టం చేశారు అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో ప్రతి ఒక్కరూ మూడు నుంచి 15 మందిని విలీలలోకి వెళ్లి మాట్లాడి ఓటు వేయించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు నేను ఎలాంటి వాడిని వాడు తెలుసు కానీ మీరందరూ ఎమ్మెల్యే ఎలక్షన్లో చేసినటువంటి తప్పులు ఇప్పుడు చేయవద్దని జగ్గారెడ్డి సూచించారు నీలమదును గెలిపించాలంటే ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు కోరారు. నీలం మధు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాట తీరు పౌరుషం పట్టుదల కళా వ్యక్తి కాబట్టి ఆయన మాటల్లోనే తెలుస్తుంది తప్పకుండా ప్రతినిధి వహించిన సంగారెడ్డి నియోజకవర్గం కృషి చేస్తారని తెలిపారు. అలాగే కార్యకర్తలకు నీలం ముందు మాట్లాడుతూ ముందు ముందు మంచి పనులు చేయాలని మెదక్ ఎంపీ స్థానంలో విజయం సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

## బిజెపి ఓటమి లక్ష్యంగా పనిచేద్దాం సిపిఎం



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి పార్లమెంట్ ఎలక్షన్లలో బిజెపి ఓటమి లక్ష్యంగా వాము పక్షాలు పనిచేయాలని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శి జయరాజ్, మరియు జలాలుద్దీన్ అన్నారు. సంగారెడ్డిలో సోమవారం సదస్సు నిర్వహించారు వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి చేయలేకనే మత రాజకీయాలు నమ్ముకుందని ఆరోపించారు. ఓట్ల గురించి మాట్లాడమంటే బిజెపి సర్కార్ మతాల గురించి మాట్లాడుతుందని మతాలకు ఓట్లకు సంబంధం లేకుండా ఉండాలని కోరారు.

## సంగారెడ్డిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాసమితి జగన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ అంబేద్కర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నుండి పాత బస్టాండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం జరిగినది. జగన్ మాట్లాడుతూ నేటి యువతకు అంబేద్కర్ విధానాలు తెలిపేందుకు ముందుకు నడవాలని జగన్ పేర్కొన్నారు. దళిత బడుగు వర్గాలకు ఆయన చేసిన మేలు మరువరానిదని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ విధానాలు తెలుసుకొని ముందుకు నడవాలని జగన్ పేర్కొన్నారు. రన్ ఫర్ కి జరిగిన తర్వాత అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు జగన్ ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చేసినటువంటి సేవలు భారతీయులకు మరువలేని అని ఆయన కొనియాడారు ఆయన చేసిన సేవలు కులమతాలకు అతీతంగా వారికి వీళ్ళకి సంబంధం లేకుండా భారత రాజ్యాంగాన్ని రచించి మనకు అందుబాటులో ఉంచిన మన బతుకులకు దారి చూపిన టువంటి అంబేద్కర్ ని ప్రతి సంవత్సరం స్మరించుకుంటూ జరుపుకోవడం మన ఆశయమని జగన్ తెలిపారు.



## సంగారెడ్డి లో ఘనంగా అంబేద్కర్ 133 వ జయంతి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:తెలంగాణ యువజన సంఘాల సమితి అధ్యక్షుడు మరియు ఆర్మీ బోర్డు వెల్ఫేర్ మెంబర్, డి సి ఐ సి చైర్మన్, కూన వేణుగోపాలకృష్ణ మరియు తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి జగన్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ధర్మరాజు జగదీష్ శ్రీనివాస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఈవీఎం వద్దు బ్యాలెట్ ముద్దు: సిపిఐ నాయకుల డిమాండ్



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ఆధ్వర్యంలో నిరసన కర్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ తాజుద్దీన్ సిపిఐ పట్టణకార్యదర్శి వినోద సంయుక్తంగా మాట్లాడుతూ ఈ పదేళ్ల కాలంలో దేశానికి మోడీ చేసింది ఏమీ లేదన్నారు అందరికీ మంచి రోజు వస్తానని చెప్పారు. ఆ మంచి రోజులు కొందరికే వచ్చాయి. ఈ దేశంలోని బడా పెట్టబడుదారులకే మంచి రోజులు వచ్చాయి. పేదరికం మరింత పెరిగిపోయింది ఇస్తా మన్న రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడ జాడలేదు అయినా దేని చూసుకొని మోడీ మళ్లీ ఎన్నికల్లో మేము 400 సీట్లు గెలుస్తామని చెప్తున్నారు వారి ధైర్యం ఒక్కటే ఈవీఎం లను ట్య%శీ%పరింగ్ చేయడం ఏ బటన్ నొక్కిన బిజెపికి ఓటు పడే విధంగా సెట్ చేసుకోవడం ప్రతిపక్షాల మీద కుట్రలు చేసి ఈడీని పంపించడమో సిబిఐ ఉసిగొల్పి భయ పెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడం బిజెపి. నైజం. నిజంగా మోడీ గారికి ఈ దేశ ప్రజల మీద ఏమైనా నమ్మకం ఉంటే మీ పార్టీ మీద మీకు చిత్తశుద్ధి ఉంటే మే .13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎం ను తొలగించి బ్యాలెట్ విదన్ని పెట్టాలని సిపిఐ డిమాండ్ చేస్తుంది ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎండి ముస్తఫా సాధిక్ అలి మహిళా సమాఖ్య నాయకురాలు లక్ష్మి ఏఐటీయూసీ నాయకులు శంకరప్ప ఎండి ఉమర్ దుర్గయ్య. పోచయ్య. పూలమ్మ. రహిమా బేగం నాగలక్ష్మి ఎండి మైబెల్లి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి దళిత సంఘాల ఆధ్వర్యంలో మహారాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో ఆదివారం రాత్రి నిర్వహించారు. పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిగినది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన రాష్ట్ర అధ్యక్షులు జగన్ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి మెదక్ ఎంపీగా నీలం మధు గెలుపు ఖాయం



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా .సదాశివపేట మెదక్ ఎంపీగా నేల మధు గెలుపు ఖాయం అయిపోయిందని రాష్ట్ర మంత్రి కొండ సురేఖ తెలిపారు సంగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశంలో ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా మెదక్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు డిసిసి అధ్యక్షురాలు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా ఆత్మకూరు మండలం చిక్మతుర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దాన్నే కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలను చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏమీ అవకతవకలు జరిగిన వారిపై కఠిన చర్య తీసుకుంటామని తెలిపారు. రైతులు ఏం బాధపడిసిన పనిలేదు అందరి ధాన్యాన్ని సేకరిస్తామని ప్రతి రైతుకు కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఐకెపి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం.

సంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు పేదల కోసం పేషెంట్లకు 38 వారాల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. సంస్థ సభ్యులు మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ లో పేదవారు వస్తారు వారికి అన్నము నీరు లేకుండా ఉ ంటారని వారి కోసం ఫౌండేషన్ ద్వారా ప్రతి సోమవారము అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

## శ్రీ రామాయణ భానువు పుస్తకావిష్కరణ

**గోగులపాటి కృష్ణమోహన్ కు పద్య సారస్వత పీఠం సన్మానం**

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్:పద్య సారస్వత పీఠం – తెలంగాణ ఆధ్వర్యంలో క్రోధి – ఉగాది వేడుకల్లో భాగంగా శతపద్య కవి సమ్మేళనం ఆదివారం రవీంద్రభారతిలో కన్నులపండువగా జరిగింది.పద్యాన్ని ఆత్మీయంగా అభిమానించే వారందరి కోసం.. పద్యాన్ని నిరంతరం పరిరక్షిస్తున్న వారందరి కోసం.. పద్యం సామాజిక చైతన్యం కోసమేనని పరితపించే వారి కోసం.. పద్యసేద్యం చేస్తున్న కృషీవలురను ఒక్క వేదికపై చేర్చడం కోసం.. పద్యానికి పట్టాభిషేకం చేసి మనఃఫలకాలపై ప్రతిష్ఠించడం కోసం.. శాశ్వత పద్య భాండాగారాన్ని నెలకొల్పడం కోసం ఏర్పడ్డదే పద్య సారస్వతపీఠం అని పీఠం అధ్యక్షుడు అవుసుల భాను ప్రకాష్ పేర్కొన్నారు.మొత్తం నూటా ఎనిమిది మంది పద్య కవులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు, నా ఫౌండేషన్ వ్యవస్థాపకులు గోగులపాటి కృష్ణమోహన్ పన్నెండు మంది కవులలతో కూడిన మొదటి ఆవృతానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ పద్యసారస్వత పీఠం పై సీసపద్యం వ్రాసి ఆలపించారు. అనంతరం అతిధుల చేతులమీదుగా సన్మానించారు ఈ సందర్భంగా అష్టావధాని పీఠం అధ్యక్షుడు అవు–సుల భాను ప్రకాష్ రచించిన శ్రీ రామాయణ భానువు పుస్తకాన్ని ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆకెళ్ళ రాఘవేంద్ర, ఈస్ట్ జోన్ డిఎస్పి రావుల గిరిధర్, సివిఎల్ నర్సింహారావు, ఆచార్య ఫణీంద్ర, శివారెడ్డి, మరుమాముల దత్తాత్రేయ శర్మ, రావికంటి శ్రీనివాస్, అర్ధచంద్ర ప్రకాశ్ రెడ్డి ప్రభృతులు పాల్గొని గ్రంథాన్ని



ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వక్తలు శ్రీరాముని గొప్పతనం గురించి వివరిస్తూ రాముని దేవునిగా కాకుండా ఒక ఆదర్శమూర్తిగా కొలవాలని ఆయన మార్గాన్ని అనుసరించాలని అప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. భావితరాలకు రామాయణ విశిష్టతను తెలియజేయడంతో పాటు పిల్లలు దానిని అనుసరించేలా ప్రతి ఒక్కరు ప్రత్యేక బాధ్యత చేపట్టాలని సూచించారు.అనంతరం అతిధుల చేతులమీదుగా శతాదిక కవులను శాలువా, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి సుమారు వందకు పైగా కవులు పాల్గొని ఉగాది ప్రాశస్త్యాన్ని, రామాయణ ప్రాముఖ్యత పై పద్యాలు ఆలపించి సభికులను అలరించారు.

## సంగారెడ్డిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవాసమితి జగన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ అంబేద్కర్.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో రన్ ఫర్ అంబేద్కర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నుండి పాత బస్టాండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్యక్రమం జరిగినది. జగన్ మాట్లాడుతూ నేటి యువతకు అంబేద్కర్ విధానాలు తెలిపేందుకు ముందుకు నడవాలని జగన్ పేర్కొన్నారు. దళిత బడుగు వర్గాలకు ఆయన చేసిన మేలు మరువరానిదని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ విధానాలు తెలుసుకొని ముందుకు నడవాలని జగన్ పేర్కొన్నారు. రన్ ఫర్ కి జరిగిన తర్వాత అంబేద్కర్ కు ఘన నివాళు లు అర్పించారు జగన్ ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చేసినటువంటి సేవలు భారతీయులకు మరువలేని అని ఆయన



కొనియాడారు ఆయన చేసిన సేవలు కులమతాలకు అతీతంగా వారికి వీళ్ళకి సంబంధం లేకుండా భారత రాజ్యాంగాన్ని రచించి మనకు అందుబాటులో ఉంచిన మన బతుకులకు దారి చూపిన టువంటి అంబేద్కర్ ని ప్రతి సంవత్సరం స్మరించుకుంటూ జరుపుకోవడం మన ఆశయమని జగన్ తెలిపారు.



## సదాశివపేటలో ఘనంగా సీతారామ కళ్యాణం ఉత్సవాలు

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీరామ కళామందిరంలో ఘనంగా నవరాత్రుల సందర్భంగా డ్రై ఫ్రూట్స్ తో పూజ నిర్వహించిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన చింతా ప్రభాకర్, క్రాంతి కిరణ్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :ఈనెల 16వ తేదీన పుల్కల్ మండలం సింగూరు చౌరస్తా వద్ద జరిగే కెసిఆర్ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగినది సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సోమవారం పరిశీలించారు. సాయంత్రం ఐదు గంటలకు మాజీ సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వస్తారని చింతా ప్రభాకర్ తెలిపారు. మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలను పార్టీ కార్యకర్తలను భారీ సంఖ్యలో తరలించాలని కోరారు వారి వెంట పార్టీ నాయకులు జెడ్పిటిసి మెంబర్లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## సింగర్ మధుప్రియ పాటను ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనరసింహా ఎంపీ అభ్యర్థి నీలం మధు



చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంపు కార్యాలయంలో నీలం మధు ముదిరాజ్, మధుప్రియతో కలిసి పాటను ఆవిష్కరించిన మంత్రి పటాన్‌చెరు, వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోసం సింగర్ మధుప్రియ పాడిన" పాటను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఆవిష్కరించారు. చిట్కూల్ లోని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ క్యాంపు కార్యాలయానికి మంత్రి దామోదర రాజనర్సింహా గారు సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, సింగర్ మధుప్రియతో కలిసి పాటను ఆవిష్కరించారు. అనంతరం పాట వీడియోను మంత్రి తిలకించారు మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ జయంతి

ఖమ్మం వాస్తవ తెలంగాణ: భారత రాజ్యాంగ రూపశిల్పి, సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆదివారం రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కామేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ నేపథ్యంలోపండితాపురం మరియు తదితర గ్రామాల్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు దళితులు మైనారిటీలు బడుగు బలహీన వర్గాల జాతులు స్వేచ్ఛగా తమ హక్కులు అనుభవిస్తున్నారంటే అది కేవలం బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన బిక్ష మాత్రమేనని, 1891 ఏప్రిల్ 14న కడు బీదరికంలో, ఒక దళిత కుటుంబంలో జన్మించి న్యాయ కోవిదుడుగా, రాజనీతిజ్ఞుడుగా,ప్రపంచవ్యాప్తంగా ఎంతో గొప్ప పేరు ప్రఖ్యాతలు సంపాదించాడు, మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశానికి మొదటి న్యాయ శాఖ మంత్రిగా పనిచేసే అగ్రవర్ణాల దురహంకారాన్ని ప్రశ్నిస్తూ దేశంలో 70 శాతం మందికి పైగా పేదవారు హక్కులు లేక తిండి లేక అలమటిస్తున్నారని, వారికి రాజ్యాంగ హక్కుల ప్రసాదించాలని పార్లమెంట్ లో పోరాటం చేసిన ఘనత ఆయనకే దక్కింది. ఆనాడు అగ్రవర్ణాల రాజకీయ ప్రముఖులు తను ప్రవేశపెట్టిన బిల్లును తిరస్కరిస్తే నైతిక విలువలకు కట్టుబడి నవభారతం ఏర్పడాలని తన పదవికి రాజీనామా చేశారు. ఈనాడు పదవుల కోసం, అధికారం కోసం, డబ్బు కోసం ఎంతో నీచ స్థాయికి దిగజారుతున్న నేటి రాజకీయ నాయకులు దిగజారిపోతున్నారని, కానీ ఆనాడే మనందరి కోసం మన హక్కుల కోసం ఒక ఉ



ద్యమకారుడుగా రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లి రాజ్యాంగ హక్కుల గురించి ప్రచారం చేసి, ఆనాటి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి మళ్లీ పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టినట్లుగా చేసిన ఘనత ఆయనకే దక్కింది. అలాంటి వ్యక్తికి ఈ దేశంలో 90 శాతం ఉన్న బడుగు బలహీన వర్గాలు, దళితులు మైనారిటీలు అగ్రవర్ణ పేదలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ముఖ్యంగా మనమంతా తెలుసుకుని మన పిల్లలకు భవిష్యత్ తరాలకు చెప్పాలని, మనందరకు ఒక స్ఫూర్తి అంబేద్కర్ మాత్రమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుబానోత్ నరసింహ నాయక్,కొమినేపల్లి మత్స్య సొసైటీ చైర్మన్ మేకల మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుచల్ల మల్లయ్య, మండల నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, అనురాధ,నాగేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు చిరంజీవి, రవి, ఉపేందర్ వెంకన్న ఆనందరావు, మన్మధరావు, శీను, రాంబాబు దొడ్ల వేణు,

# కొత్త బస్టాండ్ దగ్గర ఉన్న మురికి కల్వర్టును వెంటనే మూసివేయాలి.



**– కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ బాబు జగజ్జీవన్ రావు విగ్రహం దగ్గర ఉన్న మురికి కాలువను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కాలువను పరిశీలించి, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత 3,4 సంవత్సరాలు నుండి బస్టాండు సెంటర్లో ఈ కాలువను ముసివేయకుండ అలాగే ఉంచుతున్నారు అన్నారు. ఈ కాలవ సూర్యాపేట బస్టాండ్ చౌరస్తాలో ఉండటం ఇక్కడ ఎప్పుడు జనసంచారం, వాహనాలతో రద్దీగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. అదేవిధంగా దీని పక్కనే అనేకమంది బతుకుతెరువు కోసం చిన్నచిన్న టిఫిన్ సెంటర్లు,పాన్ షాపులు, టి స్టాళ్లు పెట్టుకొని జీవిస్తున్నా పట్టించుకోకుండా, రోడ్డు వెడల్పు చేసినప్పుడు ఈ కలువని మూయకుండా అలాగే ఉంచి వివిధ కారణాలు చూపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగేలా చేస్తున్నారు అన్నారు. ఈ కాలువ అలాగే ఉంటే దాని చుట్టుపక్కల ఉన్న జనాలకు అక్కడి నుండి వెల్లె వాళ్లకు ఆదుర్గంధపు వాసన పీల్చడం వల్ల శ్వాస వ్యవస్థ దెబ్బతిని ఊపిరితిత్తుల వ్యాధులు వస్తాయి అన్నారు. ఇకనైనా మునిసిపాలిటీ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి మురికి కాలువ పనులు పూర్తి చేసి ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వీరబోయిన రమేష్,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన జీవితాలకు అక్షరధారులు అంబేద్కర్-పూలే

**కవి,రచయిత ఏబూషి నర్సింహ్మా**

రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ :లిఅణగారిన జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయులు జ్యోతీరావు పూలే-అంబేద్కర్ అని తెలంగాణ సాహితీ హైదరాబాద్ నగర అధ్యక్షులు,కవి ఏబూషి నర్సింహ్మా అన్నారు. మునిపంపుల గ్రామంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం ఆద్వర్యంలో జ్యోతిరావు పూలే-అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సెమినార్ కు ముఖ్య వక్తగా హాజరయ్యి మాట్లాడుతూ అంటరానితనం,అసమానతలు రూపుమాపడం కోసం తమ జీవితాలను త్యాగం చేసి చరిత్రలో నిలిచారు. చదువు అందరి హక్కు అని క్రింది వర్గాలకు చదువును అందించి చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించారు. భూమి పంచాలని,పరిశ్రమలు జాతీయం చేయాలని,అందరికీ సమాన హక్కులు కల్పించాలని పోరాడినవారు. నేటి యువత పూలే,అంబేద్కర్ మార్గాన్ని అనుసరించి నయా ఆదిపత్యాన్ని దునుమాడేందుకు కంకనబద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు బొడ్డుపల్లి వెంకటేశం,గంటెపాక శివ కుమార్,తొలుపునూరి చంద్ర శేఖర్,గాదె శోభారాణి,యాదాసు దుర్గయ్య,జంపాల అండాలు,నోముల రమేష్,భూడిద భిక్షం,మేడి




బాషయ్య,గంటెపాక శ్రీధర్,జంపాల దినేష్,బత్తిని సందిప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయండి




కూసుమంచి వాస్తవ తెలంగాణ:బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వర్ రావు బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వర్ రావు కోరారు ఈరోజు కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని, వారు మాట్లాడుతూ ఏప్రిల్ 21 న హైదరాబాదులో జరిగే ఎన్నికల ప్రచార సభకు పాలేరు నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉన్నది. భారత రాజ్యాంగం రక్షించబడాలంటే బహుజన్ సమాజ్ పార్టీతోనే మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బి. ఉపేందర్ ,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బచ్చలకూరి శ్రీకాంత్ ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నాహక సభకు విజయవంతం చేయాలని పిలుపు

**మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు**

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్



పట్టణంలో అభిషేక్ శెట్కర్ నివాసంలో మీడియా మరియు ముఖ్య నాయకులతో మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు మరియు స్థానిక మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థి గాలి అనిల్ కుమార్ గారి , రాష్ట్ర మాజీ చైర్మన్ బిక్షపతి గార్లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి మీటింగ్ తేదీ 16-04-2024 సుల్తాన్ పూర్ వద్ద జరుగు బహిరంగ సభ జన సమీకరణ కొరకై నారాయణఖేడ్ నియోజకవర్గము నుండి 20,000/- మంది రావాల్సిందిగా దిశ నిర్దేశం చేశాడు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు 420 హామీలు అమలు చెయ్యకుండా ప్రజలను మోసం చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు కావున ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ, బీ జె పి పార్టీ చేసింది ఏమి లేదు మంచి నీళ్లు తపని డోర్భాగ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమాలలో ఆని మండలాల పార్టీ అధ్యక్షుడు, రైతు బంధు అద్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మెలివిన్ జోన్స్ ఫెల్లో అవార్డు అందుకున్న లయన్ నివేదన్ గుజరాతి

**– అవార్డును అందజేసిన జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ లక్ష్మి**

ఆర్మూర్ ఏప్రిల్ 15, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ కి చెందిన లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ కు 86 వెయ్యిలు ( 1000 డాలర్లు) విరాళంగా ఇచ్చినందుకు 320 %ణ% జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ లక్ష్మి మేడమ్ ప్రశంస పత్రము మరియు అవార్డు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం హైద్రాబాద్ లోనీ కేవిఆర్ కన్వెన్షన్ లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 %ణ% జిల్లా ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం గవర్నర్ మేడం మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లో ప్రతి సభ్యుడు ఇచ్చే విరాళాలు ప్రపంచ వ్యాప్తంగా నిరుపేద ప్రజలకు ఆయా అవసరాలకు స్వచ్ఛందంగా ఉపయోగపడతాయని వారు కొనియాడారు ఇట్టి అంతర్జాతీయ లయన్స్ క్లబ్ లో సామాజిక




సేవలు చేయడానికి సభ్యులు సభ్యత్వం తీసుకోవాలని వారు కోరినారు ఇట్టి కార్యక్రమంలో గ్రీన్ అధ్యక్షులు జెంటిల్ కిడ్స్ ప్రకాష్ కార్యదర్శి రాజేష్, కోశాధికారి కుంటాల నరేందర్ ప్రతినిధులు డీకే రాజేష్,చేపూర్ గనేశ్, ఆకుల రాజు స్వామి,శ్రీనివాస్, కృష్ణ దొండి తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట అభివృద్ధికి కృషి చేస్తా

**ఆదరించి గెలిపించండి పార్లమెంటులో ప్రజల గొంతునవుతా సిపియం అభ్యర్థి యండి జహంగీర్**



రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ :లిగత కొంత కాలంగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న రామన్నపేటను అధిక నిధులతో అభివృద్ధి చేస్తా ఆదరించి గెలిపించండని పార్లమెంటు సిపియం అభ్యర్థి యండి జహంగీర్ ప్రజలను కోరారు. రామన్నపేట మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట నుండి బలమైన ప్రజా ప్రతినిధులు లేక ప్రాంతం వెనకబడి పాలకుల నిర్లక్ష్యానికి గురైందన్నారు. యాభై సంవత్సరాల క్రితం నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి శిధిలావస్థకు చేరింది కనీసం డాక్టర్లు లేని దుర్భర పరిస్థితి నెలకొన్నది. మెరుగైన వైద్యం అందక అనేక మంది చనిపోతున్నారు. హామీలు,ఆడంబరాలే తప్ప ఆచరణ లేదన్నారు. దర్మారెడ్డి,పిలాయిపల్లి కాల్వలు దశాబ్దాలు దాటుతున్నా పాలకులు మారుతున్నా పూర్తి కావడంలేదన్నారు. ఇప్పటికీ రైతులకు కొంత మందికి పరిహారం అందలేదన్నారు. మూసీ కాలుష్యపు కోరల్లో ప్రజల భవితవ్యం చిక్కుకుంది. పండించే పంట,తినే తిండి అత్యంత ప్రమాద రసాయనాలతో నిండి ప్రజలు ప్రాణాంతక రోగాల భారిన పడుతున్నారు.ఇప్పటికీ గ్రామాల్లో రోడ్డు రవాణా వ్యవస్థ అస్థవ్యస్థంగా ఉందన్నారు. కనీసం గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే పరిస్థితిలో పాలకులు లేరని అన్నారు. మూడు దశాబ్దాలుగా రామన్నపేట ప్రాంత ప్రజల పక్షాన నిలబడి అనేక పోరాటాలు నడిపిన నాకు పార్లమెంటు సభ్యుడిగా అవకాశం ఇస్తే రామన్నపేట ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం రాష్ట్ర కమిటి సభ్యులు పైళ్ళ ఆశయ్య,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి,డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం,జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,నాయకులు వనం ఉపేందర్,గాదె నరేందర్,బోయిని ఆనంద్,వైస్ యంపిపి నాగటి ఉపేందర్,మామిడి వెంకట్ రెడ్డి,కందుల హనుమంతు,గొరిగె సోములు,బావండ్లపల్లి బాలరాజు,యండి రషిద్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులను రద్దు చేయాలి

కూసుమంచి వాస్తవ తెలంగాణ: సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఎక్సై%శీ%జ్ సూపర్డెంట్ నాగేందర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గ్రామాలలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి వీటివలన తాగుడుకు బానిసై యువకులు తమ నిండు ప్రాణాలను కోల్పోతున్నారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు వీటికి తోడుగా డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పానీయాలకు అలవాటు పడి అనేక కుటుంబాలు బజారున పడుతున్నాయి అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టు షాపులను రద్దు చేస్తానని వాగ్దానం చేశారు కానీ ఈనాటి వరకు అమలకు నోచుకోలేదు



ప్రభుత్వం మధ్యాన్ని కేవలం ఆదాయ వనరులుగా మాత్రమే చూస్తుంది జిల్లాలో మంచినీటి బదులు ఆస్పటల్ లేని ఊరులో ఉన్నాయి కానీ బెల్టు షాపు లేని ఊరు మాత్రం లేదు కుటుంబాలను నాశనం చేసే మాయదారి బెల్ట్ షాపులను తక్షణమే రద్దు చేసి ప్రజల ఆరోగ్యాలను కుటుంబాలను కాపాడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ నగర నాయకులు జక్కుల వనిత బేగం తదితరులు పాల్గొన్నారు

# తలంబ్రాలను బుకింగ్ రశీదును అందజేస్తున్న ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో సోమవారం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య ఆదేశాల మేరకు రేపు 17. 04. 2024. రోజున జరిగే భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలు బుకింగ్ కొరకు ఖేడ్ పట్టణం పరిధిలో షాపు షాపుకు వెళ్లి భద్రాచలం తలంబ్రాలు బుక్ చేయడం జరిగినది పిఆర్ఓ పాండు ఆధ్వర్యంలో బస్సు పాస్ సాయిల్. ప్రతి డోర్ డోర్ కి వెళ్లి బుక్ చేయడం రిగింది.అనంతరం డాక్టర్ శ్రీనివాస్. మైత్రి హాస్పిటల్ కిద్వానీ హాస్పిటల్ తనుజ డాక్టర్ మేడం ఎంబిబిఎస్ పెద్ద ఎత్తున తలంబ్రాలు బుక్ చేయడం జరిగింది. హాస్పిటల్ ఇన్చార్జ్ అర్జున్ మరి హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం ఖేడ్ ఆర్టీసీ మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు మాట్లాడుత త్వరగా బుకింగ్ చేసుకోవాలి ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం తలంబ్రాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్. 9441071134 7382830 800.పిఆర్ఓ పాండు నెంబర్ ఈ అవకాశం రెండు రోజుల మాత్రమే ఉంది కాబట్టి స్వామి వారి తలంబ్రాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# మాజి మంత్రిని కలిసిన రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతన కమిటీ



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ న్యూస్) :సూర్యాపేట తాలూకా రైస్ మిల్లర్ల అసోసియేషన్ నూతనముగా ఎన్నికయిన కమిటీ సభ్యులు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఆశిస్సులు తీసుకున్నారు. ఈ సందర్భముగా మాజీ మంత్రి నీ శాలువలతో సన్మాని0చగా వారికి స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. రైతుల కొరకు ఎలాంటి అవినీతి కు తావు లేకుండా సేవలు అందించాలని తెలిపారు.మాజి మంత్రిని కలిసినవారిలో నూతనంగా ఎన్నికైన సూర్యాపేట తాలూకా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్,ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్ర శేఖర్,కార్యదర్శి కొత్తా ఆంజనేయులు సహయ కార్యదర్శి పోతుగంటి నరసింహరావు, కోశాధికారి చల్లా అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# ఆదర్శ కమ్యూనిస్టుగా లింగమ్మ సేవలు చిరస్మరణీయం

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**



సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 15 (వాస్తవ తెలంగాణ న్యూస్) : ఆదర్శ కమ్యూనిస్టుగా కప్పల లింగమ్మ సేవలు చిరస్మరణీయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శ్లాగించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన కప్పల లింగమ్మ సంతాపసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మహిళా ఉద్యమ నాయకురాలుగా లింగమ్మ నాడు సత్వరమే స్పందించి పోరాటాలు చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున నాడు జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు లింగమ్మ పునాది లాంటి వారిని వివరించారు. సమస్య ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమై సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన లింగమ్మ నాటి నేటి తరానికి ఆదర్శవంతురాలని తన జీవితమంతా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమైన లింగమ్మ ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు పునరంకితం కావాలని సాంబశివరావు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన లింగమ్మ చేసిన సమరశీల పోరాటాలను గుర్తు చేశారు. కామ్రేడ్ కప్పల లింగమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఇంకా ఈ సంస్మరణ సభలో సిపిఐ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్న చంద్రశేఖర్, పల్లె నరసింహ ఉస్తల సృజన జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, నెలికంటి సత్యం,అనంతుల మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్, బిజెపి నాయకులు జుట్టు కొండ సత్యనారాయణ, బండారు ధనుంజయ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా శాంతి సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి రఘుపాల్ రెడ్డి, నాగేశ్వరరావు, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి ప్రముఖ పాతికేయులు డేగల జనార్ధన్ నిమ్మల ప్రభాకర్, బానోత్ అమృనాయక్ రాజారాం లింగమ్మ కుమారులు ప్రముఖ న్యాయవాది కేవీయల్ , ప్రముఖ జర్నలిస్ట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028